ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 శనివారం 26 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 81
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్

ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది. సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# ఓబీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక



- ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే
- సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం
- బీసీనని చెప్పుకునే మోదీ 11 ఏళ్లలో బీసీలకు చేసిందేమీ లేదు
- ఓబీసీల కోసం ఇక రెట్టింపు వేగంతో పని చేయబోతున్నా: రాహుల్‌గాంధీ
- తెలంగాణలో చేసిన కులగణన ఓ రాజకీయ భూకంపమని వ్యాఖ్య
- ఏఐసీసీ ఓబీసీ విభాగం 'భాగీదారీ న్యాయ సమ్మేళనం'లో నేతలు

**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

ఓబీసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం కొత్త పథకాలు తీసుకురావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. వెనుకబడిన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు. ఓబీసీలను అభ్యున్నతి వైపు ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై పార్టీ ఆధ్వర్యంలో ఒక నక్షా (ప్రణాళిక) సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. విభజించి పాలించడమే మోదీ ప్రభుత్వ విధానమని దుయ్యబట్టారు. తాను బీసీనని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ గడచిన - మిగతా2లో



## హెచ్‌సీయూ భూముల్లో సీఎంకు కమీషన్లు

- క్విడ్ ప్రో కో కింద బీజేపీ ఎంపీ సీఎం రమేశ్‌కు రూ. 1,600 కోట్ల కాంట్రాక్టు
- బీజేపీ ఎంపీకి కమీషన్లు ఇస్తుంటే రాహుల్ మౌనం ఎందుకు?
- రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ నడుమ రాజకీయ అక్రమ సంబంధం
- సోనియా ఉత్తరాన్ని అర్థం చేసుకోలేని రేవంత్‌పై జాలి వేస్తోంది
- బీఆర్ఎస్‌వీలో రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ విలీన కార్యక్రమంలో కేటీఆర్

## కొవిడ్ టీకాలతో ముప్పులేదు



- లోక్‌సభకు తెలిపిన నడ్డా
- టీకాలతో తగ్గిన 25 లక్షల మరణాలు
- భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) అధ్యయనం ఈ సంగతి నిగ్గుదేల్చింది
- రెండు డోసుల కొవిడ్ టీకాలు తీసుకుంటే ఆకస్మిక మరణ ప్రమాదం తగ్గుతుందని తేలింది

## మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణం



- ప్రకటించిన ప్రధాని మోదీ
- పరస్పర విశ్వాసమే ప్రాతిపదికగా భారత్, మాల్దీవుల మైత్రి సాగుతోంది
- ఇరు పక్షాల పెట్టుబడుల ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా పని చేస్తాం
- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు ప్రారంభమయ్యాయి



# రాహుల్‌ది ఏ కులమో చెప్పు

- మోదీని కన్వర్టెడ్ బీసీ అంటావా?
- సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం
- సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మిడిమిడి జ్ఞానంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు
- అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కులాన్ని జాతీయ స్థాయిలో ఓబీసీ జాబితాలో చేర్చింది

**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. మొదట వారి నాయకుడు (రాహుల్ గాంధీ) ఏ సామాజిక వర్గమో, ఏ కులమో చెప్పాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన ప్రజెంటేషన్‌లో ప్రధాని మోదీని కన్వర్టెడ్ బీసీ అన్నారని.. సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి మిడిమిడి జ్ఞానంతో అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో - మిగతా2లో

## ఐదోరోజూ అదే తీరు

- స్తంభించిన పార్లమెంట్ ఉభయ సభలు
- బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై వెనక్కి తగ్గని విపక్షాలు
- లోక్‌సభ, రాజ్యసభ సోమవారానికి వాయిదా



**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

పార్లమెంట్‌లో వర్షాకాల సమావేశాల్లో గందరగోళానికి ఇంకా తెరపడలేదు. విపక్ష సభ్యు లు ఆందోళనలు, నిరసనలు, నినాదాల కారణంగా వరుసగా ఐదో రోజు శుక్రవారం సైతం ఉభయ సభలు స్తంభించాయి. పలుమార్లు వాయిదా పడ్డాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల సంఘం ప్రారంభించిన - మిగతా2లో



## ఉద్యోగాల కల్పనకు కేంద్రం ప్రోత్సాహకాలు

- పీఎంవీబీఆర్‌వై ఆవిష్కారం.. ఆగస్టు 1 నుంచి అమల్లోకి
- వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఈ పథకానికి రూ.99,446 కోట్లు కేటాయింపు
- ఇందులో 1.92 కోట్ల మంది మొదటిసారిగా ఉద్యోగం పొందిన వారు ఉండాలని ఆశయంగా పెట్టుకున్న కేంద్రం

# డీలిమిటేషన్ ఇప్పట్లో కుదరదు



- ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కోరుతూ దాఖలైన రిట్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- రాజ్యాంగ నిబంధనల ప్రకారం 2026 తర్వాతే డీలిమిటేషన్ ప్రక్రియ సాధ్యమని స్పష్టీకరణ
- ఈ విషయంలో కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూ-కశ్మీర్‌తో పోల్చుకోవడం సరికాదని వ్యాఖ్య
- రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వేర్వేరు నిబంధనలు వర్తిస్తాయని వెల్లడి
- కేంద్రం నిర్ణయంలో వివక్ష లేదన్న జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం

**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాల సంఖ్యను పెంచేలా నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)కు కేంద్రాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. శుక్రవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 'ఈ పిటిషన్‌లో చట్టబద్ధత ఏదీ కనబడలేదు. అందుకే దీన్ని డిస్మిస్ చేస్తున్నాం' అని - మిగతా2లో

## లోక్‌సభలోనే అభిశంసన చర్యలు

- కేంద్ర ప్రభుత్వ తీర్మానాన్ని స్వీకరించనున్న స్పీకర్ ఓం బిర్లా
- ప్రతిపక్షాలపై పైచేయి సాధించాలని బీజేపీ నిర్ణయం



వివరాలు 2లో..

## ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది

- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్
- యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలి
- యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించుకోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరం

# హెచ్‌సీయూ భూముల్లో సీఎంకు కమీషన్లు

హైదరాబాద్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకం, తాకట్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కమీషన్లు ఇప్పించాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. అందుకు ప్రతిఫలంగా (క్విడ్ ప్రో కో) కింద రూ. 1,600 కోట్ల విలువ చేసే ఫోర్త్ సిటీ రోడ్డు కాంట్రాక్టును ఆయనకు సీఎం అప్పగించారన్నారు. బీజేపీ ఎంపీకి కాంగ్రెస్ సీఎం రేవంత్‌రెడ్డి రూ. వందల కోట్ల విలువ చేసే కాంట్రాక్టులు ఇస్తుంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీ నేతలతో కాంగ్రెస్ సీఎం కుమ్మక్కు అవుతున్న సంగతి రాహుల్‌కు కనిపించడం లేదా అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగంలో తెలంగాణ ర్ష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ కేటీఆర్ సమక్షంలో విలీనమైంది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ నడుమ రాజకీయ అక్రమ సంబంధం కొనసాగుతోందని మండిపడ్డారు.




**లేఖను చదవలేని రేవంత్‌కు దొంగ డిగ్రీ ఉందేమో?**

'సోనియాగాంధీ రాసిన ఉత్తరంలో ఏముందో చదవడం రాక మురిసిపోతున్న రేవంత్‌రెడ్డిని చూస్తే జాలేస్తోంది. సీఎం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాలేనని సోనియా గాంధీ చెప్పిన మాటను అర్థం చేసుకోలేక తనను ప్రశంసించిందని మురిసిపోతున్నాడు. సోనియా లేఖను కూడా చదివే తెలివి రేవంత్‌రెడ్డికి లేదు. లెటర్‌ను కూడా చదవలేని రేవంత్‌రెడ్డికి దొంగ డిగ్రీ ఉందేమోనని అనుమానం వస్తోంది'అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్న పోలీసు అధికారులు వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులకు తాము అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు.

**ఆఫర్ లెటర్లతో గప్పాలు**

'ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వని రేవంత్‌రెడ్డి.. ఆఫ ర్ లెటర్లు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నాడు. చరిత్ర ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రం కోసం విద్యార్థులు చేసిన పోరాటాలు, అమరవీరుల బలిదానాలను ప్రజలు చెప్పుకుంటారు. నల్లగొండ జిల్లా కేసీఆర్ పాలనలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. విద్యార్థులు సహా అన్ని వర్గాలకు మోసపూరిత హామీలు ఇచ్చి రేవంత్ అధికారంలోకి వచ్చాడు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రోజుకో ఆరోపణ మాపై చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు'అని కేటీఆర్ మండిపడ్డారు. సమావేశంలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లా ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఓటు తూటాతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి**

లింగంపేట ఆత్మగౌరవ గర్జన సభలో కేటీఆర్

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటు అనే తూటాతో బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటే అహంకారంతో విర్రవీగుతున్న సీఎం రేవంత్‌రెడ్డికి, ఆయనకు తొత్తులుగా పనిచేస్తున్న అధికారులకు బుద్ధి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు వ్యాఖ్యానించారు. 'పాలన చేతగాక రాష్ట్రాన్ని తెర్లు జేసిండ్రు. గురుకులాల్లో నూరు మంది పోరగాండ్లు చనిపోయిండ్రు. అందాల భామలకు లక్ష రూపాయల భోజనం పెట్టిన ప్రభుత్వానికి.. పిల్లలకు వంద రూపాయల భోజనం పెట్టడానికి చేతులు రావడం లేదు.
మీదికెల్లి బలుపు మాటలు.. ఇలాంటి ప్రభుత్వానికి ఓటు తూటానే సరైన సమాధానం'అని కేటీఆర్ పేర్కొన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ గర్జన సభలో లింగంపేటకు చెందిన దళిత నేత ముదాం సాయిలును సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ లింగంపేటలో అంబేడ్కర్ జయంతి రోజున అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు దళిత నేత ముదాం సాయిలు బట్టలూడదీశారన్నారు. కానీ తాము అదే అంబేడ్కర్ సాక్షిగా సాయిలును గౌరవించామన్నారు. అంబేడ్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని.. తెలంగాణ ఏర్పడిన తర్వాత 125 అడుగులతో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వ అరాచకాలు, దారుణాల నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేది ఒక్క కేసీఆర్ నాయకత్వమేనన్నారు. కాగా, కేసీఆర్ దెబ్బతో తెలంగాణను వదిలివెళ్లిన చంద్రబాబు మళ్లీ తెలంగాణలో టీడీపీ జెండా ఎగరాలని కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఆరోపించారు. 'బనకచర్ల'పై ఢిల్లీలో సమావేశానికి వెళ్లబోనన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. చంద్రబాబు పిలవగానే ఉరికి సంతకం పెట్టి గోదావరి నీళ్లను రాసిచ్చారని దుయ్యబట్టారు.

# లోటు నుంచి సాధారణం దిశగా..

హైదరాబాద్

నైరుతి వర్షాలు జోరందుకున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వానలు రైతాంగానికి ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభం నుంచి దాదాపు నెలన్నర పాటు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా..ఇప్పుడిప్పుడే కురుస్తున్న వానలు సాగు పనులకు కాస్త ఊతమిస్తున్నాయి. వర్షపాత గణాంకాలు లోటు నుంచి సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 31.48 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, శుక్రవారం నాటికి 30.48 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షపాతాన్ని పరిశీలిస్తే.. 3 శాతం లోటు ఉంది. శనివారం ఉదయంకల్లా గణాంకాలు లోటు నుంచి సాధారణాన్ని చేరుకుంటాయని, నెలాఖరుకల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఆశాజనకంగా వర్షపాత గణాంకాలుంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.



**12 జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువగా...**

12 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్‌లో సాధారణం కంటే 40 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 34 శాతం, రంగారెడ్డి జిల్లాలో 24 శాతం, నారాయణపేటలో 14 శాతం, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 13 శాతం అధిక వర్షాలు కురిశాయి. భద్రాద్రి కొత్తగూడెం, మహబుబాబాద్, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, వనపర్తి, ఖమ్మం, ములుగు జిల్లాల్లో కూడా సాధారణం కంటే అధిక వర్షాలు కురిశాయి.
మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా వర్షపాతం గణాంకాలు లోటులోనే ఉన్నాయి. మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతానికి కాస్త సమీపానికి వచ్చాయి.
తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లోని పశ్చిమబెంగాల్ తీరం, బంగ్లాదేశ్ ప్రాంతంలో వాయుగుండం కేంద్రీకృతమైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఈశాన్య అరేబియన్ సముద్ర ప్రాంతం నుంచి మహారాష్ట్ర మీదుగా ఉత్తర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉన్నట్టు వివరించింది దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల తేలికపాటి వర్షాలు, ఉత్తర ప్రాంత జిల్లాల్లోని కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

# ఆపరేషన్ సింధూర్ ఆన్‌లోనే ఉంది

న్యూఢిల్లీ

పహల్గామ్ ఉగ్రదాడిలో తర్వాత పాకిస్తాన్‌లో ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అనేది ఇంకా ఆన్‌లోనే ఉందని సీడీఎస్(చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు.  ఈరోజు(శుక్రవారం జూలై 25) ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌కు హాజరైన అనిల్ చౌహాన్ మాట్లాడుతూ..ఆపరేషన్ సిందూర్ అనేది అవసరమైన సందర్భంలో మళ్లీ  జూలు విదల్చడానికి ఇంకా సిద్ధంగానే ఉందన్నారు.

**అది నిరంతరం నేర్చుకునే ప్రక్రియ**

ఇక భారతదేశ యుద్ధ సామర్థ్యం గురించి ఆయన పలు కీలక విషయాలను చెప్పుకొచ్చారు. యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలన్నారు. యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించు కోవడానికి  ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా  చాలా అవసరమన్నారు.  అటు సస్త్ర(యుద్ధం) ఇటు శాస్త్రం(జ్ఞానం) అనేవి మిలటరీకి 24%ఇ%7, 365 రోజులు చాలా కీలకమన్నారు.

**మూడు స్థాయిల్లో మాస్టర్ కావాలి..**

యుద్ధ రంగంలోకి దిగే సైనికుడు ౹్రధానంగా మూడు స్థాయిల్లో మాస్టర్ కావాల్సిన అసవరం ఉందన్నారు. అందులో , నిర్దిష్టమైన ప్రణాళిక, వ్యూహాత్మకత, కార్యాచరణ, అనేవి యుద్ధ రంగంలో ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. వీటిలో ప్రతీ సైనికులు ఆరితేరి ఉండాలన్నారు. ఇది ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ ముందకు సాగడమే తప్ప ఇందులో షార్ట్ కట్స్ అంటూ ఏమీ ఉండవన్నారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానం యొక్క నిరంతర పురోగతి ద్వారా మనం అపూర్వ మైన వేగాన్ని చూస్తున్నామని, దాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగితేనే యుద్ధంలో పైచేయి సాధిస్తామన్నారు.
కాగా,  ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అసువులు బాసారు. కశ్మీర్ పర్యాటక ప్రాంతాల్నిచూ డటానికి వెళ్లిన పర్యాటకులు ఉగ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలోనేఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టింది. మే 7వ తేదీన భారత్ చేపట్టిన ఈఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఉనికిలో లేకుండా పోయే ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకుంది.ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ అతాలకుతలమైంది.  భారత్ దాడుల్ని తిప్పి కొట్టలేక ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ కాస్త దారికొచ్చింది. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌లోకి చొచ్చుకుపోయిని భారత ఆర్మీ బలగాలు అక్కడ కీలక ఉగ్రస్థావరాలను చిన్నాభిన్నం చేశారు. సుమారు వందమందికి పైగా ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడం ఒకటైతే, ఉగ్రస్థావరాలు ఉన్న చోటల్లా భారత్ చేసిన దాడులకు పాకిస్తాన్ ఊపిరి తీసుకోలేకపోయింది.  అలాగే పాక్ ఆర్మీ క్యాంపుల్ని కూడా భారత్ టార్గెట్ చేసి పైచేయి సాధించింది. భారత్ దాడులకు గుక్క తిప్పులేకపోయిన పాకిస్తాన్.. మే 10వ తేదీన కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చింది. పాకిస్తాన్ మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్.. భారత్ ఆర్మీకి ఫోన్ చేసి కాల్పుల విరమణ ఒప్పందానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.. అదే సమయంలో పాకిస్తాన్ మళ్లీ ఎటువంటి దుస్సాహసానికి పాల్పడ్డాఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉందని గట్టి హెచ్చరికల నడుమ కాల్పుల విరమణకు అంగీకరించింది భారత్.

## రాహుల్‌ది ఏ కులమో చెప్పు




-మొదటిపేజీ తరువాయి

కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. "1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మండల్ కమిషన్ నివేదిక ప్రకారం.. మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. అప్పుడు మోదీ ఎమ్మెల్యేగా కూడా లేరు. అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కులాన్ని జాతీయ స్థాయిలో ఓబీసీ జాబితాలో చేర్చింది. అదే సమయంలో విశ్వబ్రాహ్మణులతో పాటు మరికొన్ని కులాలను కూడా బీసీల్లో చేర్చారు. ఆ తర్వాత కూడా చాలా కులాలను ఎస్సీ, ఎస్టీల జాబితాలో చేర్చారు. మరి వారందరినీ కూడా కన్వర్టెడ్ కులాలకు చెందిన వారని చెబుతారా?" అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పెంచిన బీసీ రిజర్వేషన్లతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని బీజేపీ కోరుకుంటోందని.. అయితే ఆ 42శాతం రిజర్వేషన్లు అక్బరుద్దీన్, అసదుద్దీన్, అజారుద్దీన్, షబ్బీర్ అలీ వంటి ముస్లిం వర్గానికి కాకుండా పూర్తిగా బీసీలకే అందేలా ఉండాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనలో 56 శాతం బీసీలు ఉన్నట్టు తేలిందంటూ.. అందులోనే 10 శాతం ముస్లింలను చూపించిందన్నారు. 10శాతం ఈబీసీ రిజర్వేషన్లలో ముస్లింలు లబ్ధి పొందే అవకాశం ఉందని, మళ్లీ బీసీల కింద చూపి మరో 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి, రాహుల్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలా తెచ్చే బీసీ రిజర్వేషన్లతో అసదుద్దీన్ పార్టీ, షబ్బీర్ ఆలీ, అజారుద్దీన్ వంటి కాంగ్రెస్ నేతలకు లబ్ధి చేకూర్చడమే తప్ప.. బీసీలకు ఒనగూరే ప్రయోజనమేమీ లేదన్నారు. తాము కాంగ్రెసలా తూతూమంత్రపు సర్వేలు చేయబోమని... రాజ్యాంగ బద్ధంగా కులగణన చేసి, బీసీలకు న్యాయం చేస్తామని కిషన్‌రెడ్డి చెప్పారు.

**పార్టీ నిర్ణయిస్తే సమర్థిస్తాం..**

బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలన్న సీఎం రేవంత్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా.. కిషన్‌రెడ్డి స్పందిస్తూ.. "వేరే వారికి నీతులు చెప్పే ముందు రేవంత్‌రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేసి, బీసీని ముఖ్యమంత్రిని చేయాలి. దత్తాత్రేయ ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వంపై మా పార్టీ నిర్ణయం తీసుకుంటే తప్పకుండా సమర్థిస్తాం" అని చెప్పారు. తెలంగాణలో ఫోన్‌ట్యాపింగ్‌పై ఇప్పటివరకూ చర్యలేమీ లేవని, కాంగ్రెస్ అధిష్ఠానానికి, బీఆర్ఎసకు మధ్య అవగాహన కుదిరిందని ఆరోపించారు.

**బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రణాళికలు: పాయల్ శంకర్**

కులగణన ద్వారా బీసీల జనాభా లెక్క తేలినప్పుడు ఆ ప్రాతిపాదికన రాష్ట్ర మంత్రివర్గంలో ఎందుకు మంత్రి పదవులు ఇవ్వట్లేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ మాటలకు, చేతలకు పొంతన లేదని.. కేవలం బీజేపీని బద్నాం చేసి తప్పించుకోవాలని చూస్తోందని ఆరోపించారు.

## లోక్‌సభలోనే అభిశంసన చర్యలు

న్యూఢిల్లీ

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే తీర్మానాన్ని మాత్రమే లోక్‌సభలో చర్చకు స్వీకరించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఆ తర్వాత ఆయనపై విచారణ కోసం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేస్తారని తెలిపాయి. జస్టిస్ వర్మ అవినీతికి పాల్పడినట్లు కమిటీ విచారణలో తేలితే అభిశంసన ప్రక్రియ ప్రారంభిస్తారని పేర్కొన్నాయి. జస్టిస్ వర్మ అభిశంసన కోసం రాజ్యసభలో ఇప్పటికే విపక్ష 'ఇండియా' కూటమి ఒక తీర్మానం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ తీర్మానాన్ని అప్పటి ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ స్వీకరించడం వివాదాస్పదంగా మారింది. చివరకు అదే ఆయన పదవికి ఎసరుపెట్టింది.  రాజ్యసభలో ప్రతిపక్షాల తీర్మానాన్ని ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టబోతున్నట్లు తెలిసింది. జస్టిస్ వర్మ విషయంలో తామే పైచేయి సాధించాలని అధికార బీజేపీ నిర్ణయించుకుంది. ఆయనను పార్లమెంట్‌లో అభిశంసించడం ద్వారా న్యాయ వ్యవస్థలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమన్న సంకేతాలను ఇవ్వదలిచింది. అంతేకాకుండా న్యాయ వ్యవస్థ కంటే పార్లమెంటే అత్యున్నతం అని తేల్చిచెప్పాలని బీజేపీ భావిస్తున్నట్లు సమాచారం.

## డీలిమిటేషన్ ఇప్పట్లో కుదరదు

-మొదటిపేజీ తరువాయి



ధర్మాసనం పేర్కొంది. 2014 నాటి ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేయాలని... దాని ప్రకారం ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యను పెంచేందుకు డీలిమిటేషన్ ప్రక్రియను కేంద్రం ప్రారంభించేలా ఆదేశించాలని ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిన జమ్మూ%–%కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన కోసం నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం.. ఇదే విషయంలో ఏపీ, తెలంగాణను మినహాయించడం వివక్షేనని.. ఇది రాజ్యాంగ విరుద్ధమని పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. అయితే సుప్రీంకోర్టు ధర్మాసనం మాత్రం జమ్మూ–కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఏపీ, తెలంగాణను మినహాయించడం రాజ్యాంగబద్ధమేనని స్పష్టం చేసింది.  రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 (3)కి లోబడే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ఉందని, దాని ప్రకారం 2026 తర్వాత నిర్వహించే తొలి జనాభా లెక్కల అనంతరమే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టడం సాధ్యమవుతుందని తేల్చిచెప్పింది.

**అనుమతిస్తే ఇక పిటిషన్ల వరద: సుప్రీం ధర్మాసనం**

జమ్మూ%–%కశ్మీర్‌లో ఇప్పటికే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై పిటిషనర్ చేసిన వివక్ష వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మధ్య నియోజకవర్గాల పునర్విభజనలో వర్తించే నిబంధనలు వేర్వేరుగా ఉన్నాయని, అందుకే జమ్మూకశ్మీర్‌కు జారీ చేసిన నోటిఫికేషన్‌ను రాష్ట్రాల పరిస్థితులతో సరిపోల్చడం తగదని వ్యాఖ్యానించింది. ఇలాంటి విజ్ఞప్తులను స్వీకరిస్తే దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఇలాంటి పిటిషన్లు వరదలా కోర్టులను ముంచెత్తే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. అలాంటి పరిణామాలకు తాము తలవంచలేమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఓబీసీల కోసం ప్రత్యేక ప్రణాళిక

-మొదటిపేజీ తరువాయి

11 ఏళ్లలో ఓబీసీల కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. శుక్రవారం ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో ఏఐసీసీ ఓబీసీ విభాగం నిర్వహించిన 'భాగిదారీ న్యాయ సమ్మేళనం'లో ఆయన మాట్లాడారు.

**ఆర్ఎస్ఎస్, బీజేపీ విషం లాంటివి..**

'తెలంగాణలో ప్రతి సామాజిక వర్గానికి సంబంధించి ఒక నివేదిక తయారు చేశారు. కర్ణాటకలో కూడా చేస్తున్నారు. దాని ఆధారంగా వారికి పథకాలు రూపొందిచాలని ముఖ్యమంత్రులకు సూచించాం. సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని కోరాం. తెలంగాణ, కర్ణాటక సర్వేల్లో అగ్రకులాలకు చెందినవారు 5, 10 శాతం ఉన్నారని తెలుస్తోంది. వీళ్లే ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎందుకంటే వీళ్ల దగ్గర విద్య, మానసిక బలం ఉంది. ఆర్ఎస్ఎస్, బీజేపీ విషం లాంటివి. ఆ విషాన్ని ఒక్కసారి రుచి చూద్దామనుకుంటే చనిపోతారు. ఓబీసీ కులగణన చేయాలని మొట్ట మొదటిసారిగా రాహుల్‌గాంధీ చెప్పారు. గతంలో ఎవరూ చెప్పలేదు. అలాంటి రాహుల్‌గాంధీకి మద్దతిస్తారా? లేక దేశాన్ని ముక్కలు చేసేవారికా? ఆలోచించుకోవాలి..'అని ఖర్గే అన్నారు.

**మోదీ అబద్ధాలకు సర్దార్**

'బీసీ అయిన నన్ను కాంగ్రెస్ వాళ్లు వేధిస్తున్నారని ప్రధాని మోదీ పదే పదే అంటున్నారు. మేము కాదు.. మోదీయే అందరినీ వేధిస్తున్నారు. అందరినీ మట్టిలో కలిపేసి ఆయన ఒక్కడే సజీవంగా ఉండాలనుకుంటున్నారు. మోదీజీ ఎప్పుడూ అబద్ధాలే చెబుతారు. ఆయన అబద్ధాలకు సర్దార్. పార్లమెంటులో కూడా అసత్యాలు చెబుతారు. అబద్ధాలు చెప్పే ప్రధాని దేశం, సమాజానికి మంచి చేయలేరు..'అని ఖర్గే ధ్వజమెత్తారు.

**ఓబీసీ వర్గాలను రక్షించుకోవడంలో వెనుకబడ్డా: రాహుల్‌గాంధీ**

ఓబీసీ వర్గాన్ని రక్షించే విషయంలో నేను వెనుకబడ్డా. మీ సమస్యలను ఆ సమయంలో నేను లోతుగా అవగాహన చేసుకోలేదు. 10, 15 ఏళ్ల ముందు దళితులు, ఆదివాసీల సమస్యలను అర్థం చేసుకోగలిగా. కానీ ఓబీసీల సమస్యలను లోతుగా అర్థం చేసుకోలేకపోయా. ఇది కాంగ్రెస్ పార్టీ తప్పు కాదు.. కచ్చితంగా నా తప్పే. ఆ సమయంలోనే కులగణన చేయించి ఉంటే..ఇప్పుడు నేను చేయించాలనుకున్నట్లుగా ఉండేది కాదు. ఓబీసీల కోసం ముందుగా నేను చేయలేకపోయిన పనిని ఇప్పుడు రెట్టింపు వేగంతో చేయబోతున్నా..'అని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తెలిపారు.

**తెలంగాణ సర్కారు వద్ద ఉన్న డేటాకు తిరుగులేదు..**



'తెలంగాణలో చేసిన కులగణన ఒక రాజకీయ భూకంపం. అది దేశ రాజకీయాలను కుదిపేసింది. దాని తర్వాత పరిణామాలు ఇంకా మీరు చూడలేదు. గతంలో ఒకసారి సునామీ వచ్చింది. రెండు మూడు గంటల తర్వాత దాని ప్రభావం కనిపించింది. అదే తెలంగాణలోనూ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో ఉన్న డేటాకు దేశంలో ఎక్కడా ఎదురులేదు. ఆ డేటా ఆధారంగా తెలంగాణలోని మొత్తం కార్పొరేట్ సంస్థల్లో ఎంతమంది ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు ఉన్నారనేది ఒక్క నిమిషంలోనే చెప్పవచ్చు. అయితే తెలంగాణలో కార్పొరేట్లలో ఎంతమంది ఓబీసీ యజమానులు, దళిత యజమానులు ఉన్నారు? అక్కడ లక్షలు, కోట్ల రూపాయల ప్యాకేజీలు లభిస్తాయి. కానీ ఓబీసీలకు ఎంత ప్యాకేజీ లభిస్తోందని అడిగితే..నేను జీరో అంటాను. అక్కడ దళితులు, ఓబీసీలు, ఆదివాసీల్లో ఎవ్వరికీ ఇలాంటి ప్యాకేజీలు దక్కడం లేదు. దేశంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలే కూలీ పనిచేస్తారు..'అని రాహుల్ పేర్కొన్నారు.

**ఉత్పాదక శక్తికి గౌరవం దక్కాలి**

'ఏ దేశాన్ని అయినా నడిపించేది ఉత్పదక శక్తే. అలాంటి శక్తికి దేశం ఏం ఇస్తోంది? రోడ్లు, భవనాలు, కాలేజీలు, ఆసుపత్రులు, ఆలయాలు నిర్మించేది మీరే. ఈ పని కోసం దేశం మీకు ఏం ఇస్తోంది? నేను ఏదైనా అనుకుంటే అది సాధించే వరకు ఊరుకోను. కులగణన ఒక్కటే కాదు.. ఉత్పాదక శక్తికి దేశంలో గౌరవం దక్కాలన్నదే నా లక్ష్యం. దేశ ఉత్పాదక శక్తి చరిత్రను ఆర్ఎస్ఎస్, బీజేపీలు కలిసి చెరిపేసే ప్రయత్నం చేశాయి. పాఠ్య పుస్తకాల్లో ఓబీసీల చరిత్ర ఎక్కడుంది? దేశంలో 55, 60 శాతం ఉన్న ఓబీసీల చరిత్రను కావాలనే చెరిపేశారు. ఎప్పుడైతే మీరు మీ చరిత్ర తెలుసుకుంటారో ఆ రోజు ఆర్ఎస్ఎస్ మీ శత్రువు అని తెలుసుకుంటారు. మా ప్రభుత్వాలు ఉన్నచోట ముందుగా కులగణన ఎక్స్‌రే, ఎంఆర్ఐ చేస్తాం. ఓబీసీలు ఎంతమంది ఉన్నారు? ఎక్కడున్నారు? భాగస్వామ్యం ఎంత? అనేది తేలుతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ స్థాయిలో కుల గణన, 50 శాతం అడ్డుగోడలు పడగొతాం..'అని కాంగ్రెస్ అగ్రనేత చెప్పారు.

**ఇంగ్లిష్‌తో డబుల్ బ్యారెల్ ప్రోగ్రెస్**

'చదువు ఉన్నవారు వేగంగా అభివృద్ధి చెందుతారని తెలంగాణ సర్వేలో తెలిసింది. విద్యతో పాటు మీ దగ్గర ఇంగ్లిష్ ఉంటే డబుల్ బ్యారెల్ ప్రోగ్రెస్ ఉంటుందని తేలింది. ఇంగ్లిష్‌ను దేశం నుంచి తొలగించేస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రాంతీయ భాషలు ఎంతో అవసరం. కానీ దాంతో పాటు ఇంగ్లిష్ కూడా అవసరం. అందుకే మా మూడో నినాదం ప్రైవేట్ విద్యా విధానంలో దళితులకు, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించడమే..'అని రాహుల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, సురేష్ షెట్కార్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, కర్ణాటక సీఎం సిద్ద రామయ్య, రాజస్తాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భగేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదోరోజూ అదే తీరు

-మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై విపక్షాలు మండిపడ్డాయి. దీనిపై పార్లమెంట్‌లో వెంటనే చర్చించాలని, కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని నిలదీశాయి. నినాదాలతో హెూరెత్తించాయి. ప్రతిపక్షాల ఆగ్రహావేశాల వల్ల పరిస్థితి చెయ్యి దాటిపోతుండడంతో లోక్‌సభ, రాజ్యసభను సోమవారానికి వాయిదా వేస్తుతన్నట్లు సభాపతులు ప్రకటించారు. చెప్పుకోదగ్గ కార్యకలాపాలేవీ జరగకుండానే వర్షాకాల సమావేశాల్లో తొలివారం ముగిసిపోవడం గమనార్హం.

**లోక్‌సభలో నినాదాల హెూరు**

లోక్‌సభ శుక్రవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు ప్రారంభించారు. స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు. దీనిపై చర్చకు విపక్ష సభ్యులు అడ్డుతగిలారు. చేసేది లేక స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. సభ పునఃప్రారంభమైన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. విపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చి నినాదాలు చేశారు.

ఓటర్ల జాబితా సవరణపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, విపక్షాలు సహకరించాలని స్పీకర్ స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ కోరారు. అయినా విపక్ష సభ్యులు వినిపించుకోలేదు. ఇప్పుడే చర్చ ప్రారంభించాలని తేల్చిచెప్పారు. వారిపై జగదాంబికా పాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సి సభలో ఈ అలజడి ఏమిటని ప్రశ్నించారు. దీనివల్ల ఎవరికీ ఉపయోగం ఉండదని అన్నారు. సభ వాయిదా పడేలా చేయడం గొప్ప విషయం కాదని హితవు పలికారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగకపోతే దేశమే నష్టపోతుందని చెప్పారు. చర్చించాల్సిన బిల్లులు చాలా ఉన్నాయని, సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. గోవాలో ఎస్టీలకు అసెంబ్లీ స్థానాలు కేటాయించేందుకు ఉద్దేశించిన కీలకమైన బిల్లుపై చర్చిద్దామని న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ చెప్పారు. అయినా విపక్షాల తీరులో మార్పు రాలేదు. దీంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు జగదాంబికా పాల్ ప్రకటించారు. 'కార్గిల్ విజయ్ దివస్' నేపథ్యంలో కార్గిల్ అమర వీరులకు లోక్‌సభలో నివాళులర్పించారు. ఎంపీలంతా కొంతసేపు మౌనం పాటించారు.

**'ఓటు చోరీ బంద్ కరో'**



పార్లమెంట్ ఎగువ సభలోనూ విపక్షాల ఆందోళన యథాతథంగా కొనసాగింది. వివిధ అంశాలపై రూల్ 267 కింద చర్చను కోరుతూ విపక్షాలు ఇచ్చిన 28 నోటీసులను తిరస్కరిస్తున్నట్లు డిప్యూటీ చైర్మన్ హరివంశ్ చెప్పారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ అంశాన్ని ప్రతిపక్ష ఎంపీలు లేవనెత్తారు. దీనిపై సభలో తక్షణమే చర్చించాలని పట్టుబట్టారు. ఉదయం రాజ్యసభ మొదలైన వెంటనే నినాదాలు మిన్నంటడడంతో రఘువంశ్ సభను మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు. సభ మళ్లీ ప్రారంభమైన తర్వాత ప్రశ్నోత్తరాలు ప్రారంభించారు.

వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌పై బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సమాధానం ఇస్తుండగా ప్రతిపక్ష ఎంపీలు బిగ్గరగా కేకలు వేశారు. బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణను ఆపాలని డిమాండ్ చేశారు. 'ఓటు చోరీ బంద్ కరో' అంటూ నినదించారు. కొందరు ఎంపీలు వెల్‌లోకి ప్రవేశించారు. వెనక్కి వెళ్లిపోవాలని, సభకు సహకరించాలని సభాపతి స్థానంలో ఉన్న బీజేపీ ఎంపీ ఘన్‌శ్యామ్ తివారీ పదేపదే విజ్ఞప్తి చేసినా వారు పట్టించుకోలేదు. దాంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు ఘన్‌శ్యామ్ తివారీ ప్రకటించారు.

**కమల్ హాసన్ ప్రమాణం**

ప్రముఖ సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం(ఎంఎన్‌పీ) పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ శుక్రవారం రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు డీఎంకే నాయకులు రాజాత్తి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్ సైతం ఎగువ సభ సభ్యులుగా ప్రమాణం చేశారు.

**విపక్షాల నిరసన**

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్)ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష 'ఇండియా' కూటమి ఎంపీలు పా ర్లమెంట్ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు. మకరద్వారం మెట్లపై వినూ త్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ అని రాసి ఉ న్న పత్రాలను చించివేసి, చెత్తకుండీలో విసి రేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చించాలని తేల్చిచెప్పారు.

**సభకు సహకరించడానికి విపక్షాల అంగీకారం**

నిరసనలు, నినాదాలు పక్కనపెట్టి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఇకపై సజావుగా సాగేందుకు సహకరిస్తామని ప్రతిపక్ష నేతలు చెప్పారు. వర్షాకాల సమావేశాల్లో నిత్యం గందరగోళ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం అన్ని పార్టీల సీనియర్ నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సభా కార్యకలాపాలకు సహకరించాలని కోరగా, ప్రతిపక్ష నాయకులు అందుకు అంగీకరించినట్లు పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. సోమవారం నుంచి నిర్మాణాత్మక చర్చలు సాగిద్దామని స్పీకర్ సూచించారు. ప్రజలకు మేలు కలిగేలా సభలో అర్థవంతమైన చర్చలు జరగాలన్నదే తన ఉద్దేశమని ఆయన వివరించారు. ఆపరేషన్ సిందూర్‌పై సోమవారం పార్లమెంట్‌లో చర్చ ప్రారంభం కానుంది.

## ఉద్యోగాల కల్పనకు కేంద్రం ప్రోత్సాహకాలు

న్యూఢిల్లీ

కొత్తగా ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించేందుకు కేంద్రం నూతన పథకాన్ని ఆవిష్కరించింది. పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎంవీబీఆర్‌వై) పేరుతో ఉద్యోగ అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని ప్రారంభించినట్టు శుక్రవారం కార్మిక శాఖ తెలిపింది. ఈ పథకం ఆగస్టు ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానుందని, వచ్చే రెండేళ్లలో 3.5 కోట్లకు ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంతో ఈ పథకానికి రూ.99,446 కోట్లు కేటాయించినట్టు తెలిపింది. ఇందులో 1.92 కోట్ల మంది మొదటిసారిగా ఉద్యోగం పొందిన వారు ఉండాలని ఆశయంగా పెట్టుకొంది. 2025 ఆగస్టు ఒకటో తేదీ నుంచి 2027 జూలై 31లోగా ఈ ఉద్యోగాలను కల్పించాల్సి ఉంటుంది. కొత్తగా ఉద్యోగాలు పొందినవారితోపాటు ఉద్యోగాలు కల్పించిన యజమానులకూ ప్రోత్సాహకాలు అందించనుండడం ఈ పథకం ప్రత్యేకత. వస్తువుల తయారీ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ పథకం పార్ట్-ఏలో తొలిసారిగా ఉద్యోగాలు పొందిన వారికి, పార్ట్-బిలో యజమానులకు అందించే ప్రోత్సాహకాలను ప్రస్తావించారు. తొలిసారిగా ఉద్యోగాలు పొందిన వారు ఈపీఎఫవోలో పేరు నమోదు చేసుకొని ఉంటే వారికి ఒక నెల ఈపీఎఫ్ వేతనాన్ని ప్రోత్సాహకంగా ఇస్తారు. ఇది గరిష్ఠంగా రూ.15,000 వరకు ఉంటుంది. రూ.లక్ష వరకు వేతనం పొందే వారూ ఈ ప్రోత్సాహకం పొందేందుకు అర్హులే. ఆరు నెలల సర్వీసు పూర్తయిన తర్వాత తొలి విడత ప్రోత్సాహకం లభిస్తుంది. 12 నెలలు ఉద్యోగం చేసి, యాజమాని నిర్వహించే 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమా'న్ని పూర్తి చేసిన తర్వాత రెండో విడత ప్రోత్సాహకం చెల్లిస్తారు. దీన్ని ఫిక్సిడ్ డిపాజిట్ రూపంలోగానీ, సేవింగ్స్ పత్రాల రూపంలోగానీ కొంతకాలంపాటు డిపాజిట్ చేయాలి. కొత్తగా సృష్టించే ఉద్యోగాలకే ఈ ప్రోత్సాహకం లభిస్తుంది. పార్ట్-బి ప్రకారం అదనంగా కల్పించే ప్రతి ఉద్యోగానికి ప్రోత్సాహకం కింద యజమానికి ప్రతినెలా రూ.3,000 చొప్పున రెండేళ్లు ఇస్తారు. తయారీ రంగ యజమానులకైతే మూడు, నాలుగేళ్లపాటు కూడా ఈ ప్రయోజనం కల్పిస్తారు.

## కొవిడ్ టీకాలతో ముప్పులేదు

దిల్లీ



భారతదేశంలో 18-45 వయసువారిలో ఆకస్మిక మరణ ప్రమాదం కొవిడ్ టీకాల వల్ల పెరగలేదని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా శుక్రవారం లోక్‌సభకు తెలిపారు. భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) అధ్యయనం ఈ సంగతి నిగ్గుదేల్చిందని వివరించారు. కొవిడ్ వల్ల ఆస్పత్రిపాలవడం, కుటుంబంలో ఆకస్మిక మరణాలకు గురైన చరిత్ర ఉండటం, మరణానికి 48 గంటల ముందు అతిగా తాగడం లేదా అతిగా వ్యాయామం చేయడం, మాదకద్రవ్యాలు తీసుకోవడం వంటివి జరిగితే ఆకస్మిక మరణ ముప్పు పెరుగుతుందని తేలింది. 2023 మే-ఆగస్టులో 19 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని 47 ఆస్పత్రులలో ఐసీఎంఆర్-జాతీయ అంటువ్యాధుల పరిశోధన సంస్థ (ఎన్ఐఈ) అధ్యయనం జరిపాయి. రెండు డోసుల కొవిడ్ టీకాలు తీసుకుంటే ఆకస్మిక మరణ ప్రమాదం తగ్గుతుందని తేలినట్లు నడ్డా తెలిపారు. ఐసీఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనం కూడా ఇదే సంగతి నిర్ధారించిందని చెప్పారు.

**టీకాలతో తగ్గిన 25 లక్షల మరణాలు**

కొవిడ్-19 టీకాల వల్ల 2020 నుంచి 2024 మధ్య ప్రపంచవ్యాప్తంగా 25 లక్షలకుపైగా అకాల మరణాలను నిలువరించగలిగినట్లు తాజా అధ్యయనం పేర్కొంది. ప్రతి 5400 టీకా డోసులకు ఒకటి చొప్పున మరణాన్ని ఆపగలిగినట్లు తెలిపింది. కొవిడ్-19 వ్యాక్సిన్ వల్ల ప్రయోజనం కలిగిందనడానికి ఇది విస్పష్ట ఆధారమని వివరించింది. ఇటలీలోని క్యాథలిక్ యూనివర్సిటీ ఆఫ్ మిలాన్, అమెరికాలోని స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ పరిశోధన నిర్వహించారు. వీరు కొవిడ్-19కు సంబంధించిన ప్రపంచవ్యాప్త మరణాల డేటాను విశ్లేషించారు. ఈ మరణాలు టీకా వేసుకోవడానికి ముందు సంభవించాయా లేక ఆ తర్వాత చోటుచేసుకున్నాయా అన్నది పరిశీలించారు. దీని ఆధారంగా.. ఒక నమూనాను రూపొందించి, కొవిడ్ టీకా లేకుంటే ఎన్ని మరణాలు సంభవించి ఉండేవన్నది గణించారు. టీకాల వల్ల ప్రాణాలు కాపాడుకున్నవారిలో 82 శాతం మంది.. వైరస్ సోకడానికి ముందే వ్యాక్సిన్లు పొందారని శాస్త్రవేత్తలు తెలిపారు. టీకాల సాయంతో మరణాన్ని తప్పించుకున్నవారిలో 90 శాతం మంది.. 60 ఏళ్లు పైబడ్డవారేనని వివరించారు.

## మాల్దీవులకు రూ.4,850 కోట్ల రుణం

మాలే



బ్రిటన్ నుంచి శుక్రవారం మాలే చేరుకున్న భారత ప్రధాని మోదీకి మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఘనస్వాగతం పలికారు. పరస్పర విశ్వాసమే ప్రాతిపదికగా భారత్, మాల్దీవుల మైత్రి సాగుతోందని ముయిజ్జుతో ద్వైపాక్షిక సంప్రదింపుల సందర్భంగా మోదీ ప్రకటించారు. ముయిజ్జు, మోదీలు వాణిజ్య, రక్షణ, మౌలిక సదుపాయాల రంగాల్లో పరస్పర సహకారంపై ద్వైపాక్షిక సంప్రదింపులు జరిపారు. కొంత కాలంగా మసకబారిన మైత్రిని పునరుద్ధరిస్తూ ప్రధాని మోదీ చేపట్టిన ఈ పర్యటనలో భాగంగా మాల్దీవులకు రూ 4,850 కోట్ల రుణాన్ని ప్రకటించారు. మాల్దీవుల వార్షిక రుణ చెల్లింపుల మొత్తాన్ని 40 శాతం మేర కుదించారు. ఈ ప్రకటన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న మాల్దీవులకు ఎంతో ఊరట కల్పించనుంది. ఇరు పక్షాల పెట్టుబడుల ఒప్పందాన్ని ఖరారు చేసే దిశగా పని చేస్తామని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంప్రదింపులు ప్రారంభమయ్యాయని ప్రధాని ప్రకటించారు. పొరుగుదేశాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ భారత్ అనుసరిస్తున్న మహాసాగర్ విధానంలో మాల్దీవులది ప్రముఖ స్థానమని మోదీ పేర్కొన్నారు. "దేశాధ్యక్షుడు ముయిజ్జు నాకు స్వాగతం పలకడానికి విమానాశ్రయానికి రావడం నన్ను కదిలించింది" అని ప్రధాని అన్నారు. రానున్న రోజుల్లో ఇరు దేశాల మైత్రి గణనీయమైన ప్రగతి సాధిస్తుందన్న నమ్మకం తనకుందన్నారు. తమ దేశాల ప్రతినిధి బృందాలతో కలిసి చర్చలు ప్రారంభించడానికి ముందు ఇరువురు నేతలూ కొంతసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. 2023లో అధికారానికి వచ్చిన ముయిజ్జు చైనాతో సంబంధాలు పెంపొందించుకొని "ఇండియా ఔట్" విధానాన్ని అనుసరించారు. తాజాగా భారత్, మాల్దీవుల సంబంధాల పునరుద్ధరణను ఒక దౌత్య విజయంగా భావిస్తున్నారు. మాల్దీవుల రక్షణ కార్యాలయంపై మోదీ భారీ చిత్రాన్ని ప్రదర్శించడం ప్రధాని పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# కార్గిల్ విజయం భారత వీర జవాన్లకు అంకితం

1998లో మన దేశంతో పాటు పాకిస్థాన్ కూడా అణ్వస్త్రాలను ప్రయోగించి తమ సత్తా చాటుకొని అణ్వస్త్ర దేశాల జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దేశ సరిహద్దుల్లో శాంతి స్థాపన దిశగా ఉద్రిక్తతలు తగ్గించేందుకు రెండు దేశాలు ఫిబ్రవరి 1999లో లాహోర్ డిక్లరేషన్‌లో సంతకాలు చేశాయి. ముందు బుద్ధిమంతుల వలె, వెనుక మోసగాళ్ల వలె నడపకున్న చరిత్ర కలిగిన పాకిస్థాన్ తన నీచ బుద్ధిని తరుచుగా చూపిస్తూనే ఉన్నది. ఇలాంటి దుర్బుద్ధి కలిగిన పాపాల పాకిస్థానీ కుట్రల్లో భాగంగా కశ్మీర్‌లో అలజడి సృష్టించడం, సైన్యం చొరబాట్లు జరపడం, ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి భారత్‌లో హింసాత్మక చర్యలను ప్రేరేపించడం, వాస్తవాదీన రేఖను దాటి వ్యూహాత్మక కీలక భారత భూభాగాన్ని ఆక్రమించే ప్రయత్నాలు చేయడం తరుచుగా కొనసాగుతూనే ఉన్నాయి. 1999 అక్టోబర్, మే మాసాల్లో లడక్ ప్రాంత కార్గిల్ జిల్లా సరిహద్దుల్లో పాకిస్థానీ సైనికులు వాస్తవాదీన రేఖను 130 – 200 చ కి మీ మేర దాటి భారత భూభాగంలోకి ప్రవేశించి, పర్వత శిఖరాలను, వ్యూహాత్మక మిలిటరీ స్థావరాలను ఆక్రమించారు. ఈ ఆక్రమణలతో  కశ్మీర్, లడక్‌ల మధ్య సంబంధాలను అడ్డుకోవాలనే కుట్రలను పన్నింది పాపాల పాకిస్థాన్.  03 మే 1999 రోజున గొర్ల కాపరుల ద్వారా అసలు పాకిస్థాన్ దురాలోచనలను పసిగట్టిన భారత సైనికులు, పరిస్థితుల తీవ్రతలను గమనించి ఉన్నతాధికారులకు చేరవేయడం జరిగింది. పరిస్థితులను లోతుగా అన్వేషించిన భారత రక్షణ శాఖ, కేంద్ర ప్రభుత్వం “ఆపరేషన్ విజయ్” పేరుతో రెండు లక్షల సైనిక బలగాలతో కార్గిల్ పరిరక్షణ దిశగా యుద్ధం ప్రకటించింది. యుద్ధానికి అనువైన ఎత్తైన భూభాగాలను ఆక్రమించిన పాక్ సైన్యం, చొరబాటుదారులదే పై చేయిగా ప్రారంభంపైన భీకర యుద్ధం రెండు నెలలు, 3 వారాలు, 2 రోజులు కొనసాగింది. ఈ పోరులో పాకిస్థాన్ ఆక్రమించిన భారత భూభాగాలను తిరిగి చేజిక్కించుకొని, 26 జూలై 1999 రోజున భారత్ విజయాన్ని ప్రకటిస్తూ, “టైగర్ హిల్స్”పై జాతీయ పతాకాన్ని ఎగురవేసి అధికారికంగా యుద్ధం ముగిసినట్లు, పాక్ సైన్యం తలవంచి తోక ముడిచినట్లు ప్రకటించింది. కార్గిల్ యుద్ధ విజయంలో భారత ఆర్మీతో పాటు ఇండియన్ ఏయిర్ ఫోర్స్ కూడా చేయి అందించడంతో పాకిస్థాన్ సైన్యం తలవంచక తప్పలేదు. భారత సైన్యం చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, ప్రాణాలను సహితం లెక్కించక ముందడుగు వేసిన జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమర జవాన్లకు నివాళులు అర్పిస్తూ ప్రతి ఏట 26 జూలై రోజున దేశ భక్తి ఉప్పొంగే “కార్గిల్ విజయ్ దివస్”ను ప్రతి భారత పౌరుడు అత్యంత అభిమానం, దేశం పట్ల ప్రేమతో ఘనంగా నిర్వహించుకోవడం సర్వసాధారణం అయ్యింది. కార్గిల్ విజయ్ దివస్ రోజున ఢిల్లీలోకి ఇండియా గేట్ వద్ద అమర జవాన్ జ్యోతి వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించడంతో పాటు దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం పరిపాటి అయ్యింది. శ్రీనగర్‌కు 205 కిమీ దూరంలో ఉన్న కార్గిల్‌లో రక్తం గడ్డకట్టకు పోయే అతిశీతల –45 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతల నడుమ భారత సైన్యం చేసిన యుద్ధం అనన్యసామాన్యం, అనితరసాధ్యం అని చరిత్ర రుజువు చేస్తున్నది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాల పై భాగాన దొంగచాటుగా చేరిన పాక్ సైనికులతో పర్వతాలు ఎక్కుతూ, పాక్ కాల్పులను తప్పించుకుంటూ, భారత సైన్యం చూపిన యుద్ధ నీతి రేపటి మిలటరీ చరిత్రకు పాఠ్యాంశం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఈ యుద్ధంలో రెండు వైపుల సైనికులు ప్రాణాలను కోల్పోవలసి వచ్చింది. “ఆపరేషన్ సఫేద్? సాగర్” పేరుతో ముందుకు సాగిన కార్గిల్ పోరులో భారత పక్షాన 527 మంది ప్రాణత్యాగం చేయడంతో పాటు 1,363 మంది సైనికులు గాయపడ్డారు. పాకిస్థాన్ పక్షాన 1,200 సైనికులు–చొరబాటుదారులు మరణించగా, 1,000కి పైగా గాయపడ్డారు. నిత్యం చొరబాట్లనా ప్రోత్సహించడం, ఉగ్రవాదులకు శిక్షణలు ఇవ్వడంతో పాటు ఆధునిక ఆయుధాలను అందించడం చేస్తున్న పాకిస్థాన్‌కు గతంతోనే 1947, 1965, 1971 ఇండోపాక్ యుద్ధాల్లోను ఓటమి పరాభవాలు చవి చూపింది. కార్గిల్ యుద్ధంలో భారత వీర అమర జవాన్ ‘కెప్టెన్ విక్రమ్ బాత్రా’ను “కార్గిల్ హీరో”గా, హెలికాప్టర్ పైలెట్ ‘ఫ్లైట్ లెఫ్టినెంట్ గుంజన్ సక్సేనా’ను “కార్గిల్ గర్ల్”గా వారి వీరత్వాన్ని ప్రస్తుతిస్తున్నది. కుక్క తోక వంకరే అన్నట్లుగా ఇటీవల 22 ఏప్రిల్ 2025 రోజున పహెల్గామ్ దుర్ఘటనలో పాక్ ఉగ్రవాదులు 26 మంది అమాయక హిందువులను గుర్తించి కాల్చి చంపడంతో కన్నెర్ర చేసిన భారత్ “ఆపరేషన్ సింధూర్” పేరుతో పాక్ ఉగ్ర స్థావరాలను బాంబులతో మట్టుబెట్టడం, పాకిస్థాన్ మిలటరీ స్థావరాలను నేలమట్టం చేయడం, పాకిస్థాన్ ఓటమిని అంగీకరించే స్థితికి తీసుకురావడం కూడా చూసాం. నేడు తాత్కాలిక యుద్ధ విరమణ ఒప్పందం కొనసాగినా ఏ క్షణమైన పాక్ తోక కదిపితే భారత సైన్యం ధీటుగా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. రాబోయే రోజుల్లో పాక్ పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించాల్సిందే, బుద్ధిలేని పాకిస్థాన్‌కు తగిన స్థానం చూపాల్సిందే. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ల కుటుంబాలకు బాసటగా నిలుద్దాం. కార్గిల్ విజయంలో భాగస్వాములైన జవాన్లను హృదయపూర్వకంగా అక్కున చేర్చుకొని సన్మానించుకుందాం. కార్గిల్ యుద్ధ చరిత్రను నేటి యువతకు వివరిస్తూ, వారిలో భారత్ పట్ల ప్రేమను రగిలిద్దాం. జై జవాన్, జై కిసాన్, జై విద్వాన్, జై అనుసంధాన్, భారత్ మాతా కీ జై అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు వినిపిద్దాం.



# కమనీయ చిత్రాల సృషికర్త

చిత్రకళా ప్రపంచంలో ఆయన ఓ మహా వృక్షం. చిత్రకళకు ఎనలేని  కీర్తిని ఆర్జించిన పెట్టిన అద్భుత కళాకారులు ఆయన. ఆయనే భారతీయ సాంప్రదాయ చిత్ర లేఖనంలో అద్భుతాలు సాధించిన చిత్ర లేఖకులు కొండపల్లి శేషగిరి రావు. తెలుగు చిత్రకళను అంతర్జాతీయ వేదికపై ఆవిష్కరించి, విశ్వ వ్యాపితం చేసిన గొప్ప కళాకారులు శేషగిరిరావు. కొండపల్లి శేషగిరి రావు (జనవరి 22, 1924 – జూలై 26, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుప్రసిద్ధ చిత్రకారులైన కొడపల్లి శేషగిరి రావు 1924 జనవరి 22 న వరంగల్ జిల్లా, పెనుగొండ గ్రామంలో ఒక బ్రాహ్మణ భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి, పరిసరాల శిల్ప కళా సౌందర్యాన్ని, ఆయా దృశ్యాల నుండి స్ఫూర్తిపొంది తన మనో ఫలకంపై ముద్రించుకుని, సుదీర్ఘ, సునిశిత అధ్యయనంతో  కొన్ని వందల చిత్రాలకు ఆయన జీవం పోశారు. చిన్నతనం లోనే ఆయనలోని సృజనాత్మకతను పరిశీలించిన ఆ పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ దీనదయాళ్ ఆనాడే కొండపల్లి గొప్ప కళాకారుడవుతాడని గ్రహించారు. ప్రోత్సహించారు. బెంగాల్, శాంతినికేతన్ లో చిత్రలేఖనం అభ్యసించి, జె ఎన్ టి యు ఫైన్ అర్ట్స్ కళాశాలలో అధ్యాపక వృత్తి చేపట్టారు. అయితే ఆయన చిత్రలేఖనా ప్రస్థానం అప్రతి హతంగా సాగింది. భారతీయ ఇతిహాస అంశాలను చిత్రించడంలో  శేషగిరిరావు పట్టు సాధించారు. ఆయనది అందె వేసిన చేయిగా మలుచు కున్నారు. అజంతా, ఎల్లోరా గుహల చిత్రాలను (తిరిగి) గీసిన చిత్రకారుడు జలాలుద్దిన్ ద్వారా కొన్ని మెళకువలు నేర్చుకున్నారు. జైపూర్ లోని బనస్థలి విద్యాపీట్ లో “ఫ్రెస్కో” పెయింటింగ్ పద్ధతిని అభ్యసించారు. ప్రకృతి, చారిత్రక గాథలను.. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని ఆయన సజీవ చిత్రాలుగా మలిచారు. ఆయన చిత్రాలలో శకుంతల, దమయంతి, రామాయణం వంటి పురాణాల వివిధ సన్నివేశాలు పలువురి ప్రశంసలు అందు కున్నాయి. లేపాక్షి తదితర చారిత్రక చిత్రకళా కేంద్రాలను దర్శించి, తన భావానుగుణంగా రూపు నిచ్చారు. వరూధినీ– ప్రవరా ఖ్యుడు, రాణి రుద్రమ, గణపతి దేవుడు, శకుంతల చిత్రాలను చిత్రించారు. పోతన భాగవతాన్ని 16 సార్లకు పైగా చదివి, కొండపల్లి అద్భుత సృష్టి చేశారు. చిత్రించారు. అజంతా, ఎల్లోరా, రామప్ప, రాచకొండ దేనినీ ఆయన వదల లేదు. దశాబ్దాల నాటి రంగుల్లో ఆంధ్రపత్రికలో ముఖచిత్రంగా వచ్చిన పోతన చిత్రాన్ని వందలాది తెలుగువారు ఫ్రేములు కట్టించు కున్నారంటే ఆయన ప్రతిభ స్పష్టం అవుతున్నది. ఆక్వా టెక్స్‌చర్ పెయింటింగ్‌లకు ఆయన మార్గదర్శకుడిగా చెబుతారు. ఆయన చిత్రాలను దేశ పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ , సాలార్ జంగ్ మ్యూజియం లలో ప్రదర్శించారు. కైరో, ఇటలీ, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, కోలాలాంపూర్, లండన్, అమెరికా, మాస్కో తదితర దేశాల్లో జరిగిన ఎగ్జిబిషన్లలో శేషగిరిరావు చిత్రాలు ప్రదర్శిత మయ్యాయి. వాషింగ్టన్ డీసీలోని భారత రాయబార కార్యాలయం, పిట్స్‌బర్గ్ వేంకటేశ్వర స్వామి ఆలయాలకు ఆయన చిత్రాలు మరింత శోభను తీసుకు వచ్చాయి. 1975లో ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన రూపొందించిన తెలుగుతల్లి పెయింటింగ్ ప్రశంసలు పొందింది. తెలుగు మహాసభల సందర్భంగా కొండపల్లి శేషగిరిరావు తెలుగు తల్లిని సాక్షాత్కరింప జేశారు. ఆ చిత్రం ఆధారంగానే తెలుగు తల్లి విగ్రహాలనూ రూపొందించారు. విశ్వామిత్రుడు వంటి ఐతిహాసిక వ్యక్తుల నుంచి, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్నాటి బ్రహ్మనాయుడు వంటి చారిత్రక వ్యక్తుల నుంచి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వరకూ తన చిత్రంలో నీరాజనం పలికారు కొండపల్లి. అన్నమయ్య, త్యాగయ్య వంటి వాగ్గేయకారులు, జానపద కళాకారులు ఆయన కళా రూపాల్లో ఒదిగి పోయారు. మహాత్మా.గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పాటు ఎంతో మంది ప్రముఖులు ఆయన చిత్రాలను మెచ్చుకున్నారు. 1994 లో శేషగిరిరావును అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రత్యేకంగా సత్కరించారు. మ్యాక్స్ ముల్లర్ భవన్ డైరెక్టర్ పీటర్ స్విడ్జ్‌ల అభినందనలు అందుకున్నారు. 1950 నుంచి 90 వరకు ఆయన 37 వ్యాసాలు రాశారు. అవి ‘చిత్ర, శిల్పకళా రామణీయకము’ పేరుతో 2009లో పుస్తకంగా వెలువడ్డాయి. హైదరాబాదు, మైసూరు, మద్రాసు, ఆలిండియా ఆర్ట్ ఎగ్జిబిషన్స్, కోల్‌కతా అకాడమీ ఆఫ్ ఫైనార్ట్, ఏపీ లలిత కళా అకాడమీ అవార్డులను అందుకున్నారు. భారత దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొన్న  అరవై వసంతాల తరువాత ప్రభుత్వం, జులై 2005 లో శేషగిరి రావును “స్వాతంత్ర సమర యోధుడిగా” గుర్తించి 3,000 రూపాయల వేతనం అందించింది. కేంద్ర మానవ వనరుల శాఖ పక్షాన 1988లో ఎమిరిటస్ ఫెలోషిప్‌ను, తెలుగు యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్‌ను ఆయనకు అందజేశారు. 1993 లో రాజీవ్ రత్న ఎవార్డు పొందేరు. 1996 లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది.  ప్రతిష్ఠాత్మక హంస అవార్డును కూడా ఆయన అందుకున్నారు.



# ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వంపై ఊహాగానాలు!?

భారత రాజ్యాంగ వ్యవస్థలో రెండవ అగ్ర పదవి అయిన ఉపరాష్ట్రపతి స్థానం, రాజ్యాంగబద్ధమైన గౌరవం, పార్లమెంటరీ బాధ్యతల సమ్మేళనానికి ప్రతీకగా నిలుస్తుంది. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటరీ వ్యవస్థను సమర్థంగా నడిపించే బాధ్యత ఈ పదవికి ఉంటుంది. జూలై 21, 2025న జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేయడంతో, ఆయన ఉత్తరాధికారిగా ఎవరు బాధ్యత చేపడతారన్న అంశం ఇప్పుడు దేశ రాజధానిలో రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, బీజేపీ ఈ ఎంపికను వ్యూహాత్మకంగా ఉపయోగించుకునే అవకాశం ఎక్కువ. విపక్షాలైతే దీనిని రాజకీయ నైతికత, సామాజిక సమతుల్యత, ప్రాతినిధ్య విలువలతో కూడిన అంశంగా చూడాలని ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు ప్రముఖుల పేర్లు వినిపిస్తూ రాజకీయ చర్చలకు తావిస్తున్నాయి. ఈ జాబితాలో ముందుగా వినిపిస్తున్న పేరు హరివంశ్ నారాయణ్ సింగ్‌ది. బీహార్‌కు చెందిన హరివంశ్ పాత్రికేయ రంగంలో రాణించి, 2014లో జేడీయూ తరపున రాజ్యసభకు ఎన్నికై, 2018లో డిప్యూటీ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. ఆయన విధి నిర్వహణలో తటస్థత, నిబద్ధత స్పష్టంగా కనిపించాయి. అధికార పక్షానికి అనుకూలంగానూ, విపక్షాలకు ఆమోదయోగ్యంగానూ ఉండేలా వ్యవహరించిన ఆయనను మళ్ళీ ఎంపిక చేయాలన్న సూచనలు బీజేపీలో ఉన్నట్లు సమాచారం. దీంతో పాటు బీహార్ సీఎం నితీశ్ కుమార్ పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ఎన్డీఏ పునఃసంఘటనలో ఆయన పాత్ర కీలకం కావడంతో, ఆయనను ఉపరాష్ట్రపతిగా ప్రతిష్ఠించడం ద్వారా బీజేపీ, బహుళదళ వ్యూహానికి సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేయవచ్చునని భావిస్తున్నారు. ఆయన పరిపాలనా అనుభవం, లౌకిక రాజకీయ చాతుర్యం ఈ స్థానానికి అర్హతను ఇచ్చే అంశాలు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పేరు కూడా సమీక్షనలో ఉంది. విద్యార్థి ఉద్యమాల నుండి కేంద్ర మంత్రిగా ఎదిగి, ఆర్టికల్ 370 రద్దు తరువాత కాశ్మీర్‌లో పరిపాలనను స్థిరపరిచిన ఆయనకు రాజ్యాంగ నిబద్ధతపై ఉన్న పట్టుదల గుర్తించదగ్గది. ఆయన ఎంపిక అంటే రాజ్యాంగ పునరుద్ధరణ పట్ల కేంద్ర ప్రభుత్వం చూపే స్పష్టతకు సంకేతంగా తీసుకోవచ్చు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు కూడా ప్రచారంలోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ బీజేపీ వేదాంతి రాజకీయ నాయకుడు ముఖ్యమంత్రి, కేంద్ర హోంమంత్రి, రక్షణ శాఖ మంత్రి హోదాల్లో అనేక బాధ్యతలు నిర్వహించారు. అయితే ప్రస్తుతం ఆయన దేశ భద్రతకు కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నందున, ఉపరాష్ట్రపతి స్థానానికి వెళ్ళే అవకాశం తక్కువగా ఉందన్న అభిప్రాయాలు ఉన్నాయి. తెలంగాణ నుంచి బీజేపీ సీనియర్ నాయకుడు బండారు దత్తాత్రేయ పేరు కూడా చర్చనీయాంశంగా మారింది. సామాజిక న్యాయం, దక్షిణాది ప్రాతినిధ్యం, బలమైన పార్టీ నిబద్ధతకు ప్రతీకగా ఆయన పేరు నిలుస్తుంది. క్షేత్రస్థాయి కార్యకర్తగా మొదలై కేంద్ర మంత్రిగా ఎదిగిన ఆయన, హర్యానా గవర్నర్‌గా పరిపాలన నిర్వహించిన అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ఎంపిక బీజేపీకి దక్షిణాదిలో మరింత స్థిరతను, సామాజిక సంకేతాలను ఇచ్చే అవకాశముంది. ఈ నేపథ్యానికి మరొక విలక్షణతను జోడించే పేరు రాం మాధవ్‌ది. ఆర్‌ఎస్‌ఎస్ పూర్వ ప్రచారక్‌గా, బీజేపీలో ముఖ్యమైన వ్యూహకర్తగా, విదేశాంగ, జాతీయ భద్రత రంగాలపై అవగాహన కలిగిన రాజకీయ విశ్లేషకుడిగా రాం మాధవ్ ప్రసిద్ధి. ఆయనలో ఉన్న సిద్ధాంతపరమైన నిబద్ధత, అంతర్జాతీయ అనుభవం, అభ్యుదయ ఆలోచనల కలయిక బీజేపీకి ఒక కొత్త తరహా ఉపరాష్ట్రపతి రూపాన్ని ఇవ్వగలదు. పార్టీలో మేధావి వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్న అవసరాన్ని ఈ ఎంపిక తీర్చగలదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. ఈ సమీక్షలో ఏ అభ్యర్థిని బీజేపీ ఎంపిక చేస్తుందన్నదే ప్రధాన ప్రశ్న. పార్టీ తన సాంస్కృతిక, రాజకీయ లక్ష్యాలకు అనుగుణంగా ౧ సామాజిక సమతుల్యత, ప్రాదేశిక సమన్వయం, రాజ్యాంగ నిబద్ధత, పార్టీకి విశ్వసనీయత ౧ ఈ నాలుగు మూల్యాల మధ్య సమతుల్యాన్ని సాధించే విధంగా నిర్ణయం తీసుకుంటుందా? లేక గుణాత్మక చరిత్రను, ప్రస్తుత రాజకీయ వ్యూహాలను దృష్టిలో ఉంచుకుంటుందా? ఈ ఎన్నికలోనూ రాష్ట్రపతి ఎన్నికల మాదిరిగానే నామినేటెడ్ సభ్యులు మినహాయించి, లోక్‌సభ–రాజ్యసభ ఎంపీలు ఓటు వేస్తారు. ఎన్డీఏకు ఉన్న మెజారిటీ దృష్ట్యా, వారి అభ్యర్థికే విజయం ఖాయమని భావించవచ్చు. గతంలో భైరోసింగ్ శేఖావత్ వంటి వృద్ధ నాయకుడికి గౌరవం తెలిపిన బీజేపీ, హమిద్ అన్సారీ ద్వారా మైనారిటీ ప్రాతినిధ్యాన్ని ప్రోత్సహించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు హరివంశ్ అయితే తటస్థతకు సంకేతం, నితీశ్ అయితే బహుళదళ మైత్రికి, మనోజ్ సిన్హా అయితే రాజ్యాంగ పునర్నిర్మాణానికి, దత్తాత్రేయ అయితే సామాజిక న్యాయానికి, రాం మాధవ్ అయితే మేధావి రాజకీయ వ్యూహానికి ప్రతీకగా నిలవగలరు. ఈ పదవికి ఎవరైతే వస్తారో, వారు భారత రాజ్యాంగ గౌరవాన్ని, పార్లమెంటరీ వ్యవస్థ విలువలను నిలబెట్టే విధంగా బాధ్యత నిర్వహించాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారు. “ఎవరు ఉపరాష్ట్రపతి?” అన్న ప్రశ్న ఇప్పుడు ఒక రాజ్యాంగ పదవి ఎంపికకు మించిన అర్థాల్ని సంతరించుకుంటోంది. అది దేశ రాజకీయ దిశకు, ప్రాధాన్యాలకు, ప్రాతినిధ్య సంకేతాలకు అద్దం పట్టే ప్రశ్న. సమాధానం కోసం దేశం ఆత్రుతగా ఎదురుచూస్తోంది.

# నేత్రపర్వంగా తొలి శ్రావణ శుక్రవారం పూజలు





-శ్రీ సీతారామచంద్రస్వామి
దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి

**చౌటుప్పల్.జులై 25. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులచే వైభవంగా అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిలి మురళి,ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టు వస్త్రాలు, ఆభరణాలతో స్వామివారిని, అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమంను గాంధీ గ్లోబల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీల పర్యవేక్షణలో వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ వేదమంత్రోచ్ఛరణలతో శ్రీ భవాని మాత అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ప్రత్యేకంగా కాశీ నుండి తెచ్చినటువంటి శ్రీ చక్రంలపైన కుంకుమార్చన మహిళా భక్తులచే ఘనంగా నిర్వహించి భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి మాట్లాడుతూ... భక్తులకు కొంగుబంగారమైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భవాని మాతను పూజించిన, అర్చన చేసిన భక్తులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సౌభాగ్యం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.అలాగే శ్రావణమాసం మూడో శుక్రవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉదయం 10 గంటలకు వరలక్ష్మీ వ్రత కార్యక్రమము నిర్వహిస్తున్నందువల్ల భక్తులందరూ పూజా కార్యక్రమంలో పాల్గొనాలని దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య,డాక్టర్ ఉజ్జిని మంజుల,ప్రధాన కార్యదర్శి,ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కే వి బి కృష్ణరావు, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ సంధ్య, కోశాధికారి పోలోజు శ్రీలత,దేవాలయ ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల, రవి గౌడ్, తూర్పాటి నరసింహ, మహిళా భక్తులు చింతల విజయ లక్ష్మి, బత్తుల లత, సంద గళ్ళ విజయ, మునుకుంట్ల పద్మ, ఉప్పల కుసుమ, కొసనం అనురాధ, బొడ్డు నిర్మల, ముటుకులోజు నీరజ, దాడి పద్మ, కొంపల్లి లక్ష్మి, వనం మమత, సువర్ణ, అనూష, యామిని, పారిజాత, నిమ్మల ఆండాలు, గర్దాసు లక్ష్మి, బొబ్బిళ్ళ సుజాత, అయ్యాడపు అజిత,బొడ్డు నిర్మల ,ఉప్పల దీపిక, కాసాని ఐలమ్మ,పార్శి నికిత పార్శి శైలజ,బొబ్బిళ్ళ యశోద,వర్కాల స్వప్న, పబ్బు మౌనిక, సురోజు శోభారాణి, గట్టు సక్కు భాయ్, పోలోజు జయశ్రీ, పోలోజువాణి, దాచేపల్లి లక్ష్మి, బద్ధం స్వప్న, కటకం సునీత ముటుకులోజు విజయ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాషాయ జెండా ఎగరడం ఖాయం




**చౌటుప్పల్. జులై 25. ప్రభాత సూర్య:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో చౌటుప్పల్ మండలంలో కాషాయ జెండా ఎగడం ఖాయమని బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పరిషత్ రెడ్డి అన్నారు.శుక్రవారం భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలం, నేలపట్ల గ్రామంలో మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పరిషత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీధర్ బాబు, దూడల బిక్షం గౌడ్, కదారి కల్పన, గుజ్జుల సురేందర్ రెడ్డి, రమణగోని శంకర్, ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, చినుకుని మల్లేశం యాదవ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి, రాధారపు సత్తయ్య,చౌట సంపత్, పబ్బు వంశీ, లగోని పాండు, బుటి శ్రీను,కాయితి రమేష్ గౌడ్, భతరాజు సత్యం, దుర్గ కృష్ణ, యాస అశోక్ రెడ్డి, పబ్బతి శేఖర్ గౌడ్, దిండు భాస్కర్ గౌడ్, కట్ట కృష్ణ, ఉబ్బు బుచ్చయ్య, పొట్టబతిని బాలరత్నం, అల్మాసిపేట గౌతం, తంగెళ్ల వెంకటేశం, పబ్బు కుమార్, చిన్నం బాలరాజు, అచ్చిరెడ్డి బుచ్చిరెడ్డి, శ్రీశైలం, కంకల శ్రీశైలం, పడుసగోని శ్రీశైలం, మందుల బీరప్ప, వెంకటేశం, రమేష్, ఆకారపు శివ, మనం సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## లావణ్య ఐ కేర్ హాస్పిటల్, ఆప్టికల్స్ ప్రారంభించిన పబ్బు రాజ గౌడ్




**చౌటుప్పల్.జులై 25. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డులో శుక్రవారం లావణ్య ఐ కేర్ హాస్పిటల్, ఆప్టికల్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజ్ గౌడ్ పాల్గొని వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్లో ఐ కేర్ హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటంరాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, కామిశెట్టి భాస్కర్ గుప్తా, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,వీరమల్ల సత్తయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శివ, చుక్క సుదర్శన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో చలో వేములవాడ





**కూకట్ పల్లి, జూలై 25 (ప్రభాత సూర్య) :** సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్, రాష్ట్ర కార్యవర్గం, రాష్ట్రం నలుమూలల నుండి కుల బాంధవులు హైదరాబాదు నుండి శుక్రవారం బయలుదేరి వేములవాడకు మధ్యాహ్నం చేరుకొని కుల బాంధవులు అందరూ కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొని, అక్కడినుంచి శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించి అనంతరం వేములవాడ తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని మండలాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని పట్టణాల అధ్యక్షులు కార్యవర్గాలు, అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యవర్గాలు, కూకట్ పల్లి నియోజవర్గం నుంచి తూము మనోజ్ కుమార్, యంజాల పద్మయ్య, బాష్టిశెట్టి నర్సింగ్ రావు, జిల్లా అజిత్ రావు, గున్నాల వినోద్, తూము వివేక్, ఆకుల బాలకృష్ణ, తెల్ల హరికృష్ణ, సప్పిడి వెంకటేష్, పోలీస్ శీను, తూము శ్రీనివాస్, కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ తూము మనోజ్ కుమార్ కార్యదర్శి గా యంజాల పద్మయ్య కార్యనిర్వక కార్యదర్శి గా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన వారిద్దరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మున్నూరు కాపు అభ్యున్నతకు పాటుపడాలని, రాజకీయ రంగంలో మున్నూరు కాపులు ఎదిగేవిధంగా ప్రణాళికలు రూపొందించి రాజాధికార దిశగా మున్నూరు కాపులను తీసుకెళ్లాలని కోరారు.

# యువకుడి ప్రాణం ఖరీదు మూడు లక్షలు

వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన అమాయకుడు
అరకొర వసతులతో దవాఖానల ఏర్పాటు
వైద్యుల అర్హతలపై కొరవడిన నిఘా
సాక్షాత్తు పోలీసులు, పెద్దమనుషుల మధ్య ఒప్పందం
వైద్యం వికటించి యువకుడి దుర్మరణం



**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి :**పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందంగా మారాయి ప్రైవేటు దవాఖానలు. కార్పొరేట్ లుక్తో ఏర్పాటవుతున్న దవాఖానాలు.. వసతులు, సౌకర్యాలు, అనుభవలేమి సిబ్బంది వైద్యం చేస్తూ అమాయకుల ప్రాణాలను బలిగొంటున్నాయి. వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో స్థానిక రాఘవేంద్ర ఆసుపత్రి వైద్యుడు తంగెడంచు రాఘవేంద్ర రెడ్డి వైద్యం వికటించి ఒక దళిత యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని పెంచుకలపాడు గ్రామానికి చెందిన గ్రానైట్ బండలు, టైల్స్ పరిచే మేస్త్రీ గా కాటెపొగ రాజు (39) పనిచేసేవాడని, భార్య రాధ తో పాటు 10 సంవత్సరాల లోపు ముగ్గురు పిల్లలు ఉన్నారు మెడపై కణితి కారణంగా ఇబ్బంది పడుతున్న రాజు ఐదురోజుల క్రితం, స్థానికంగా ఉన్న శ్రీ రాఘవేంద్ర ఆసుపత్రి లో డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి తో వైద్యం చేయించుకున్నాడు. మరుసటి రోజు కంతిని పూర్తిగా సర్జరీ చేసి తొలగించాడు. రెండవరోజు చీము పెట్టడంతో ఆసుపత్రి కి వచ్చాడు. మళ్లీ చికిత్స చేసిన డాక్టర్ ఏమీకాదు ఇంటికి వెల్లమని చెప్పాడు. గురువారం పొలం పనికి వెల్లిన రాజు స్పృహ కోల్పోయి పొలం లో పడిఉండటం స్థానికులు గమనించారు. ఆసుపత్రి కి తీసుకురాగా చికిత్స చేసిన వైద్యుడు తననుంచి కాదని చేతులెత్తేశాడు. వనపర్తి కి వెళ్లమని ఉచిత సలహా ఇచ్చారని కుటుంబీకులు తెలిపారు. వనపర్తి కి హుటాహుటిన రాజును రెఫర్ చేసారని తెలిపారు. మహబూబ్ నగర్ లో ఆసుపత్రి లో టెస్టు లు చేయగా సరైన విధంగా సర్జరీ చేయకపోవడంతో తలలో నరాలు తెగి బ్లీడింగ్ అవుతుంది అని చెప్పారు. తక్షణమే నిమ్స్ ఆసుపత్రి కి వెళ్లాలని సూచించారు. అదేక్రమంలో రాజు మృతి చెందారు. మృతికి కారణమైన డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. ఆందోళన ఉధృతం కావటంతో యాజమాన్యం పోలీసుల సహాయం కోరింది. పోలీసులు ఆసుపత్రి కి చేరుకుని శాంతియుతంగా ఆందోళన ఉండాలని మృతుని బంధువులను హెచ్చరించారు. అనంతరం రాజకీయ నాయకులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు భారీగా ఆసుపత్రికి చేరుకోవడంతో యాజమాన్యం బేరసారాలకు దిగింది. ఇదిలా ఉండగా జూలై 22వతేదీ న కాలంచెల్లిన మందులను ఇవ్వటంతోనే పరిస్థితి విషమంగా మారిందని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. అనంతరం ఎస్సైలు, రాజకీయ పెద్దల సమక్షంలో డాక్టర్ తంగెడంచు రాఘవేంద్ర రెడ్డి చాంబర్ లో చర్చలు జరిగాయి. అనంతరం 3లక్షలు నగదు వచ్చే బుధవారం యాజమాన్యం ఇచ్చేవిధంగా, 10వేలరూపాయలు అంత్యక్రియలు చేయటానికి తక్షణమే ఇస్తున్నట్లు, నాయకులు పోలీసులు ప్రకటించడంతో ఆందోళన ముగిసింది. ఇదిలా ఉంటే నిర్లక్ష్యం ఖరీదు మూడు లక్షలు అయితే ప్రాణం ఖరీదు ఎంత అంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామస్తులు భార్య, ముగ్గురు పిల్లలకు ఒక్కొక్కరికి మూడులక్షలు తక్షణమే డిపాజిట్ చేయాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయన చదివింది ఎంబిబియస్ అయితే సర్జన్ లా అవతారం ఎత్తి సర్జరీలు చేయటం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కి కనిపించడం లేదా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడు కీలక పాత్ర

ఎంఈఓ ఎస్ జయ రాములు.



**పెబ్బేరు జులై 25 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో జడ్పీ హెచ్ ఎస్ స్కూల్లో. నిర్వహించిన పాఠశాల సముదాయ కార్యక్రమంలో పెబ్బేరు మండలంలో పాఠశాల విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా ఎంఈఓ .ఎస్ జయరాములు సన్మానించారు. ఎస్ జయ రాములు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడు కీలకపాత్ర అని, ప్రధానోపాధ్యాయుని చొరువతో ప్రతి పాఠశాలను అభివృద్ధి చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ . ప్రధానోపాధ్యాయుడు ఏ విష్ణువర్ధన్ రావు గుమ్మడం ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు.చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అమలుచుకోవాలి

-ఓటు హక్కు-ఒక గొప్ప బాధ్యత అనే అంశంపై ఎన్నికలు నిర్వహణ
-ఘనంగా హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎలక్షన్ డే..




**అనంతపురం, జూలై 25(ప్రభాత సూర్య):** లోలూరు వద్ద హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం ఘనంగా ఎలక్షన్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పునాది వేయడానికి విద్యార్థులలో విశిష్ట ప్రతిభ కనబరచాలని విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో సమతుల్య అభివృద్ధిని సాధిస్తూ పిల్లల బౌద్ధిక, శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాము అన్ని సీఈఓ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా సీఈఓ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ.. విద్యను ఆనందదాయకంగా మార్చడమే మా లక్ష్యంగా ప్రతి విద్యార్థి నేర్చుకునే శైలి, అవగాహన, సామర్థ్యానికి అనుగుణంగా నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యను ఆసక్తికరంగా మారుస్తూ వారిలో ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా బోధన విధానాన్ని రూపొందించాము. పాఠశాల విద్యకు తోడుగా నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని పాఠశాల జీవితాన్ని ఉత్తేజ భరితంగా మార్చి వారి ప్రతిభను వెలికి తీసే క్రీడా ,యోగ ,ధ్యానం, డిబేట్స్ ,క్విజ్ ,కవిత ,డ్రాయింగ్,వ్యాసరచనలు ,పెయింటింగ్ ,నృత్యాలు, గేయాలు వంటి పోటీలతో జీవితాన్ని అర్థం చేసుకుని సహపాఠ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి నాయకత్వ లక్షణాలను నేర్చుకుని విలువైన అవకాశం కల్పిస్తూ ఓటు హక్కు-ఒక గొప్ప బాధ్యత అనే కాన్సెప్ట్ తో పాఠశాలలో విద్యార్తులకు ఎన్నికలు నిర్వహిస్తున్నాము అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకొని పౌర బాధ్యతను కలిగి , పాఠశాల అభివృద్ధికి కట్టుబడి భవిష్యత్తు లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేసే విధంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జీఎం రామసుబ్బారెడ్డి , ఏజీఎం శంకరనారాయణ , ప్రిన్సిపాల్ ఈశ్వర్, అధ్యాపక అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థులు పాల్గొని ఓటు హక్కు గురించి వినియోగించుకోవడం జరిగిందన్నారు.

## వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే నిరుద్యోగులు విన్నర్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి.

నల్లగొండ డి.ఎస్.పి, కె. శివరాం రెడ్డి.



**నల్గొండ జులై 25 ప్రభాత సూర్య** వివిధ పోటీ పరీక్షలకు సన్నద మయ్యే నిరుద్యోగ అభ్యర్థులు విన్నర్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డి.ఎస్.పి, కె. శివరాం రెడ్డి కోరారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోని ఎల్విటి మార్కెట్లో నూతనంగా ఏర్పాటు చేసిన విన్నర్ లైబ్రరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లగొండ డిఎస్పీకే శివరాం రెడ్డి మాట్లాడుతూ నిశ్శబ్దమైన ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో విన్నర్ లైబ్రరీని నిర్వాహకులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.. ప్రతి నిరుద్యోగ అభ్యర్థి వివిధ సమస్యలను పరిష్కరించే దిశగా మరిచిపోయే వాతావరణంలో ఒక సర్వస్థితి దేవాలయంలో గా ఈ విన్నర్ లైబ్రరీ ఉపయోగపడుతుందన్నారు. విన్నర్ లైబ్రరీ నిర్వాహకులు బొడ్డుపల్లి లింగయ్య మాట్లాడుతూ నిరుద్యోగ అభ్యర్థులు ఆహ్లాదకరమైన ప్రశాంతమైన వాతావరణంతో ఎయిర్ కండిషన్లో 35 మందికి వేరు వేరుగా క్యాబిన్లతో సకల సౌకర్యాలతో ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 5 గంటల నుండి రాత్రి 10:30 వరకు ఈ విన్నర్ లైబ్రరీ వినియోగంలో ఉంటుందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నదమయ్యే నిరుద్యోగ నెలకు ?1000 చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల సురేష్, అశోక్, ఆంజనేయులు ,ఇస్లాం, గిరి ,రమేష్, వెంకటనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4 వ మహాసభను జయప్రదం చేయండి.....



**సంస్థాన్ నారాయణపురం, జూలై 25( ప్రభాత సూర్య ):** ఈనెల 29న వలిగొండలో జరిగే సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వచ్చిన బచ్చన గొని గాలయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు శుక్రవారం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాలయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26 న ఏర్పడి దేశ స్వాతంత్ర పోరాటంలోనూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొని ఈ సంవత్సరం డిసెంబర్26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభ వలిగొండ మండల కేంద్రంలో జరుపుకోవడం జరుగుతున్నది ఈ మహాసభలో ఈ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పెండింగ్ ప్రాజెక్టుల సాధన కొరకు మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని ఈ మహాసభలో రూపొందించుకోవడం జరుగుతుంది కనుక సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కే శ్రీనివాస్ దుబ్బాక భాస్కర్ చిలువేరు అంజయ్య , కలకొండ సంజీవ వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, పందుల యాదగిరి, మాజీ ఎంపిటిసి రుద్ర రాములు, భీమనపల్లి గాలయ్య, మోగదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, గొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి... డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 25 (ప్రభాత సూర్య)** వర్షాకాలంలో అంటూ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి తరచుగా వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ లాంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాలలో నీరు ఎక్కువ కాలం నిలువ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ నిర్వహించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ , మున్సిపల్ సిబ్బంది చారి, వెంకటేష్, జగన్ , శ్రీనివాస్, నాయకులు విటల్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

-మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాష్,తీగుళ్ళ శ్రీనివాస్

**చౌటుప్పల్.జులై 25. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని చౌటుప్పల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు దాసరి ప్రకాష్,తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కళాశాల బాయ్స్, గర్ల్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీజ, మనిషా, దుర్గాప్రసాద్,సిద్ధార్థ్ లు ఎన్నికైనట్లు తీగుళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ లో విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం విద్యకు దూరం చేసే విధంగా రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కానీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికే గ్రామాలనుంచి కళాశాలకు వస్తున్న విద్యార్థులు గ్రామాలలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించలేని పరిస్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేని యెడల మండలంలో ఉన్న విద్యార్థులు అందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్, నలంద డిగ్రీ కళాశాల కార్యదర్శి సృజన, అధ్యక్షులు ప్రవీణ్, కళాశాల విద్యార్థులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన బియ్యం పక్కదారి.. గతంలో కూడా ఇదే తంతు..

ఎక్కడా కూడా కనిపించని అభివృద్ధి
పనులు...పదకొండు లక్షలు స్వాహా?
ఉన్నత స్థాయి అండ నాకు
కొండంత ఉందని కొసెక్కిరి కూతలా..!?
ప్రశ్నించిన విలేకరులపై బెదిరింపులా...?
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోండి
మాజీ ఎంపిపి అనంత రాజు గౌడ్




ప్రభాత సూర్య, (మర్రిగూడ): అవినీతి అక్రమాలకు అడ్డాగా మారింది మర్రిగూడ మోడల్ స్కూల్ వాలకం. ప్రభుత్వం నుండి అభివృద్ధి నిధులు ఎన్ని వచ్చినా కానీ అభివృద్ధి పనులు జరగలేదని తెలుస్తుంది. టాయిలెట్స్ కోసం చిన్నారులు అవస్థలు పడుతున్న తీరు వర్ణాహితం. పాఠశాల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటే ప్రభుత్వం నుండి వచ్చిన నిధులకు అవినీతికి అసలు దూరమే లేదు అనేక ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.! ఈ నేపథ్యంలో శుక్రవారం మండల ఎంపిపి ఈ విషయాన్ని బట్టబయలు చేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ, అనంతరాజు గౌడ్, డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ, రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష తెలంగాణ ఇ. నవీన్ నికోలస్ ఐపీఎస్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాల గురించి, జరిగిన అవినీతి అక్రమాల గురించి పేర్కొన్నారు. మర్రిగూడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివస్వరూపారాణి చేసిన అవినీతి చిట్టాను, రాజు గౌడ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా అనంతరాజు గౌడ్ మాట్లాడుతూ, మోడల్ స్కూల్ నందు మధ్యాహ్నం పిల్లలకు పెట్టే సన్నబియ్యం పక్కదారి పడుతుందని,పరిశుభ్రత కరువైందని, టాయిలెట్స్ శుభ్రంగా లేకుండా పోయిందన్నారు. గతంలో ప్రిన్సిపాల్ పై ఇదే తంతు ఆరోపణలు వచ్చిన ఉన్నత అధికారులు చర్యలు తీసుకోలేదు అన్నారు. శివ స్వరూపారాణి ప్రిన్సిపల్ గా రాకముందు, స్కూల్ ఖాతాలో 40 లక్షల రూపాయలు ఉన్నాయని, వాటిని లెక్కా పత్రాలు లేకుండా భస్మం చేసిందన్నారు. నాలుగు లక్షల సిపిఎస్ ఇంట్రెస్ట్ డబ్బులకు పంగనామాలు పెట్టిందన్నారు. స్కూల్ నందు పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ సురేష్ కే, ప్రభుత్వం ఇచ్చిన కంప్యూటర్ ని అమ్మిన మేధావి అన్నారు. స్కూల్ నందు పాత సామాన్లు, తదితర వస్తువులను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకానికి పెట్టడంతో, స్థానిక విలేకరులు ఆ దారుణానికి అడ్డుగా నిలవడంతో, ప్రభుత్వ వస్తువులను పక్కదారి పట్టకుండా ఆపగలిగారన్నారు. 90 వేల రూపాయలు స్కావెంజర్ వేతనాలు, ఖాతాలో జమ అయినప్పటికీ వారికి వేతనాలు ఇవ్వకుండా, ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ఒకేషనల్ ట్రైనర్ గా పనులు చెయ్యని అన్వేష్ అనే ఓ వ్యక్తికి, జీతాల పేరుతో ప్రభుత్వ సొమ్మును లూటీ చేసిందని ఆరోపించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో పదకొండు లక్షలకు బోడి గుండు కొట్టిందని, ఇప్పటివరకు అటువంటి అభివృద్ధి పనులు ఏవి కూడా జరగలేదని చెప్పుకొచ్చారు. ప్రశ్నించిన విలేకరులపై బెదిరింపులకు పాల్పడుతూ, తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రచ్చకెక్కుతానని అనడం పరిపాటిగా మారిందన్నారు. నన్నేమీ చేయలేరు, ఉన్నత స్థాయి అండ నాకు కొండంత ఉందని, కొసెక్కిరి మాటలతో, అవినీతి అక్రమాలు చేస్తుందన్నారు. వెంటనే సంబంధిత అంశాలపై, పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ సొమ్మును, రికవరీ చేయాలని ఫిర్యాదులో పొందుపరిచారు. ఈ అంశాలపై స్పందించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన, అనంతరాజు గౌడును మండల ప్రజలు అభినందించారు.

# ఫోర్జరీ ముఠా గుట్టు రట్టు

: కళ్యాణ లక్ష్మి పథకంలో డాక్టర్ల సంతకాలు ఫోర్జరీ చేసిన ఇద్దరు రిమాండ్

నారాయణపురంలో నకిలీ పత్రాలపై మీసేవా సెంటర్ యజమాని, అతడి సహచరుడు అరెస్ట్




**సంస్థాన్ నారాయణపురం, జూలై 25( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గత నెల కాసుల వర్షం కురిపిస్తున్న ఫోర్జరీ దందా అనే న్యూస్ రావడంతో అట్టి న్యూస్ నందు మీసేవ సెంటర్ నందు కళ్యాణ లక్ష్మి పథకాలపై నారాయణపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ డాక్టర్స్ యొక్క సంతకాలను ఫోర్జరీ చేసి డబ్బులు సంపాదిస్తున్నారు, అని రావడంతో వెంటనే నారాయణపురం ఎమ్మార్వో స్పందించి వారి ఆఫీసు నందు ఉన్న కళ్యాణ లక్ష్మి పథకాలను చూడగా అందులో 15 ఫైల్స్ ఉండడంతో డాక్టర్ జోష్నా దేవి, రవీణ ని పిలిపించి వారి సంతకాలు చెక్ చేయగా అందులో మూడు ఫైల్స్ డాక్టర్ జోష్నా సంతకం పెట్టినట్లుగా ఉండటంతో మిగతా 12 ఫైల్స్ డాక్టర్ రవీణ సంతకం, స్టాంపు ను పొర్జరి చేసినట్లుగా ఉండటంతో వెంటనే ఎస్సై జగన్ కి ఫిర్యాదు చేయడంతో వారు 12 ఫైల్స్ కి సంబంధించిన వారిని పిలిచి విచారించగా వారు నారాయణపురం సందీప్ మీసేవ సెంటర్ నందు ఉన్న షాపు యజమాని గవ్వల సందీప్ కు ఇచ్చిన అని చెప్పగా వెంటనే సందీప్ ని విచారించగా సందీప్ అందులో ఉన్న చిల్లాపురం గ్రామానికి చెందిన మెరుగు శేఖర్ వారిద్దరి కలిసి డాక్టర్, స్టాంపును దొంగతనంగా తయారు చేయించి కళ్యాణ లక్ష్మి పథకలలో ఉన్న మొదటి వివాహ ప్రమాణ ధ్రువీకరణ పత్రంపై, పెళ్లికూతురు యొక్క ఎస్ఎస్సి మెమోపై వారు తయారు చేయించిన స్టాంపు వేసి డాక్టర్ రవీనా సంతకం ను ఫోర్జరీ చేసినారు అని తెలుపగా, వారి దగ్గర నుండి వారు తయారు చేయించిన స్టాంపును స్వాధీన పరచుకుని వారిని ఇద్దరినీ గురువారం రోజున జ్యుడీషియల్ కస్టడికి పంపించారు.

# కేసిరెడ్డి పల్లి ఐలమ్మ విగ్రహా ప్రతిష్టాపక సన్నహాక సమావేశంకు హాజరైన గోపి రజక

రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయాలి ? ఏదునూరి వీరన్న



**బచ్చన్నపేట, జూలై 25( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో 256వ, జనగామ జిల్లాలో 9వ ,బచ్చన్నపేట మండలంలోని కేసి రెడ్డి పల్లి గ్రామంలో మొదటి విగ్రహా ఏర్పాటుకు శుక్రవారం జనగామ జిల్లా బచ్చన్నపేట్ మండలం కేసి రెడ్డి పల్లి గ్రామంలో సిద్దేశ్వర రజక సంఘం అధ్యక్షులు మామిడాల లక్ష్మయ్య , మామిడాల ప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్, మండల అధ్యక్షులు ఆరెల్లి భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నహాక సమావేశానికి నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఏదునూరి గట్టేశం, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, మిన్నలపురం జలంధర్, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై వీరోచితంగా పోరాడిన యోధురాలు రజక జాతి ఆణిముత్యం చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు సన్నహాక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మన ఐక్యతను చాటాలని కోరారు. సన్నహాక సమావేశానికి గ్రామ పెద్దమనిషి మామిడాల చెన్నయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు ఓరుగంటి రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు , జిల్లా ముఖ్య సలహాదారులు మెంతెన కిష్టయ్య, గ్రామ సభ్యులు లిసిద్దయ్య, ప్రసాద్, భాస్కర్, మహేష్, బిక్షపతి,పరుశురాములు, మల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యత గల ఆహారాన్ని అందించి వారి మన్ననలు పొందాలి

కమ్మని తెలుగు కిచెన్, రెస్టారెంట్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 25 (ప్రభాత సూర్య) :** నాణ్యమైన ఆహారాన్ని కస్టమర్లకు అందించి వారి మన్నలను పొందాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోగల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోనీ మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని అలాగే రెస్టారంట్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బుయ్యని శివ, సంతోష్ ముదిరాజ్, సోము, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, రమణి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి



**చౌటుప్పల్.జులై 25.ప్రభాత సూర్య :**పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం అందరూ బాధ్యతగా తీసుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రం లింగారెడ్డిగూడెం 1వ వార్డు లోని ముత్యాలమ్మ దేవాలయం ప్రాంగణంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవంను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా మొక్కలు నాటారు. కాలనీ ప్రజలకు మొక్కలను బహుమతిగా అందజేసి వారిచే స్వయంగా ఆయన నాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటిన మొక్కలను పెంచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారికి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మొక్కల్ని పెంచాలని,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా తోడ్పాటు అందించాలని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజయ్య, ఎస్సై హనుమాన్ ప్రసాద్,ఈఈ రేణు కుమార్, వార్డు ఇన్స్పెక్టర్ సునీల్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.



**నల్గొండ జూలై 26 ప్రభాత సూర్య** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం లోని మహిళ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. విచక్షణా రహితంగా చెట్లను నరికి వేయడం, అడవుల నిర్మూలన, తదితర కాలుష్యం పెరిగిపోయి మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందని ,ఇది భావి తరాలకు దుష్పరిణామాలనిస్తాయని అన్నారు. అందువల్ల భావి పౌరులైన విద్యార్థులు స్థలాలు ఉన్న ప్రతి చోట మొక్కలు నాటడమే కాకుండా, వాటికి క్రమం తప్పకుండా నీళ్ల పోయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ , విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణలో వాసవి కన్యక పరమేశ్వరి దేవి



**పెబ్బేరు జూలై 25 ప్రభాత సూర్య** పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో శ్రావణమసం తొలి శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు లక్ష పుష్పాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యులు, మహిళలు దాదాపు 20 రకాల పూలను తీసుకొచ్చి అటు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి, ప్రధాన విగ్రహాన్ని చాలా అందంగా అలంకరించారు. శ్రీధర్ గుప్తా, కూరగాయల చిన్న రాజులు ప్రధాన విగ్రహ అలంకరణ చేశారు. సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన, పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు కిట్లు స్వామి అమ్మవారికి మహా మంగళహారతి నీరాజనం అనంతరం తీర్థ, ప్రసాదాలను వితరణ చేశారు. ఆర్యవైశ్యులు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.


## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది



**చౌటుప్పల్, జూలై 25. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పోలోజు శంకరాచారి, బాలగోని సత్తమ్మ కుటుంబాలను శుక్రవారం బీమిడి ప్రదీప్ జి, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన తూర్పింటి కిష్టయ్య కుమారుడిని పరామర్శించి బాధితుడి కుటుంబానికి కూడా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చేవెళ్లి శివకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ గంగాపురం గంగాధర్, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, ఆకుల అశోక్, మండల నాయకులు బోడిగే ఆనంద్, ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్,బాతరాజు రాజీవ్, గంగాపురం నరహరి, యూత్ అధ్యక్షులు చొప్పరి సాయికుమార్, రాచకొండ నర్సింహ, మైలారం రాములు, రాచకొండ ప్రవీణ్, వనం రాజు, తూర్పింటి ఎల్లయ్య, బొగ్గుల కిష్టయ్య, తూర్పింటి శంకర్, దేవరకొండ లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ చారి, చొప్పరి రామలింగం, ఢిల్లీ నాగరాజు రెడ్డి, చేవెళ్లి మహేష్, దేశగోని గణేష్, బొగ్గుల ఇస్తారీ, పిట్టల పెద్ద శ్రీను, పిట్టల రమేష్, చేగురి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మళ్లీ లేఆఫ్స్‌కు సిద్ధమవుతున్న ఇంటెల్



ప్రముఖ చిప్ మేకర్ ఇంటెల్ భారీగా లేఆఫ్స్‌కు సిద్ధమవుతోంది. ఈ మారు ఏకంగా 25 వేల మందిని తొలగించేందుకు సిద్ధమవుతున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకూ ఇంటెల్ 15 శాతం మంది (15 వేలు) ఉద్యోగులను తొలగించింది. గతేడాది కూడా 15 వేల మంది ఉద్యోగులను సాగనంపింది. ఇక లేఆఫ్స్ తప్పవని ఇంటెల్ ఇటీవల రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా ప్రకటించింది. సంస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్న విషయాన్ని సీఈఓ లిప్ బూ టాన్ ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. సంస్థలో కార్యకలాపాలు మరింత సులభతరం చేసేందుకు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి దశలో బాధ్యతాయుత వైఖరిని పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటెల్ ఖర్చులను తగ్గించుకునేందుకు పలు చర్యలు చేపడుతోంది. జర్మనీ, పోలాండ్‌లో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాల ప్రణాళికలను పక్కన పెట్టింది. అమెరికాలోని ఓహాయో రాష్ట్రంలో మొదలెట్టిన నిర్మాణాల కార్యకలాపాలు కూడా మందకొడిగా సాగుతున్నాయి. మరోవైపు, కోస్టారికాలోని కార్యకలాపాలను మలేషియా, వియత్నాంలకు బదిలీ చేసింది. నిర్వహణ ఖర్చులు తగ్గించుకుని, ఉత్పాదకత పెంచేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్టు ఇంటెల్ పేర్కొంది. ఈ ఏడాది వార్షిక నిర్వహణ ఖర్చులను 17 బిలియన్ డాలర్లకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంస్థ ఏప్రిల్‌లో పేర్కొంది. వచ్చే ఏడాదికి ఖర్చులను 16 బలియన్ డాలర్లకు తగ్గిస్తామని వెల్లడించింది. ఈ దిశగా మంచి పురోగతి సాధిస్తున్నట్టు కూడా ఇంటెల్ గురువారం పేర్కొంది. ఇటీవల వెల్లడించిన త్రైమాసిక ఫలితాల్లో ఇంటెల్ 2.9 బిలియన్ డాలర్ల నష్టాలు చవిచూసింది. ఆదాయం మాత్రం 12.9 బిలియన్ డాలర్ల వద్దే ఉండిపోయింది. అయితే, ఈ త్రైమాసికంలో ఆదాయం 13.6 బిలియన్ డాలర్ల వరకూ ఉండొచ్చని సంస్థ అంచనా వేస్తోంది.

## తగ్గుముఖం పట్టిన బంగారం

శుక్రవారం వేళ మహిళలకు శుభవార్త అందింది. మగువలకు ప్రియమైన బంగారం ధరల్లో భారీగా తగ్గుదల కనిపించింది. ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 1370 తగ్గగా, 22 క్యారెట్ల బంగారం ధరంపై రూ. 1260 తగ్గింది. దీంతో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,960లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,540ల వద్ద కొనసాగుతోంది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ మరే ఇతర లోహానికి లేదని చెప్పాలి. అందుకే చాలా మంది గోల్డ్ మీద ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు వస్తుంటారు. అంతేకాదు..ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ పసిడి మీద మక్కువే. ఒంటి నిండా బంగారం వేసుకోవాలని ఆశపడుతుంటారు చాలా మంది. మార్కెట్ ఒడిదుడుకులు, బంగారంపై ప్రజల్లో ఉన్న డిమాండ్ మేరకు గోల్డ్ రేట్స్ స్థిరంగా ఉండదు.. ఎప్పటికప్పుడూ మారుతూనే ఉంటాయి. గత కొంతకాలంగా బంగారం ధరల్లో విచిత్రమైన మార్పులు కనిపిస్తున్నాయి. గడిచిన కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన బంగారం ధరలు జులై 24,25తేదీల్లో తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం గోల్డ్ ధర ఎలా ఉందంటే. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,110లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.92,540 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,960 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,540 గా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర రూ.1,00,960 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,540 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,00,960, 22 క్యారెట్ల ధర రూ.92,540 లుగా ఉంది.

# అనిల్ అంబానీకి ఈడీ బిగ్ షాక్..
# 50 కంపెనీలపై సోదాలు



రిలయన్స్ అనిల్ అంబానీ కంపెనీలపై ఈడీ దాడులు చేసింది. మనీలాండరింగ్ ఆరోపణలపై అనిల్ కంపెనీలపై కేసులు నమోదయ్యాయి. మరి ఈడీ ప్రాథమిక విచారణలో ఏం తేలింది..? దాడుల్లో బయటపడ్డ ఆధారాలేంటి.? విచారణలో తదుపరి పరిణామాలు రిలయన్స్ గ్రూప్‌పై గణనీయమైన ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనిల్ అంబానీ గ్రూప్ సంస్థలపై మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ మెరుపు దాడులు చేసింది. ముంబై, ఢిల్లీలలోని 35 ప్రాంతాల్లో, 50కి పైగా సంస్థల్లో దాడులు నిర్వహించింది. 25 మంది వ్యక్తుల ఇళ్లల్లోనూ సోదాలు జరిగాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్ 17 కింద ఈడీ సోదాలు చేసింది. 2017-2019 మధ్య యస్ బ్యాంక్ నుంచి రూ.3వేల కోట్ల రుణాలు తీసుకుని దారి మళ్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. సీబీఐ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌లతో పాటు సెబీ, నేషనల్ హౌసింగ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ నుంచి అందిన సమాచారం ఆధారంగా దాడులు జరిగాయి. ఈడీ ప్రాథమిక విచారణలో యస్ బ్యాంక్ రుణాల ప్రక్రియలో తీవ్రమైన ఉల్లంఘనలు చోటు చేసుకున్నట్లు తేలింది. ఆర్థికంగా బలహీనమైన సంస్థలకు రుణాలు ఇవ్వడం, సరైన డాక్యుమెంటేషన్ లేకపోవడం, ఒకే చిరునామా, డైరెక్టర్లతో బహుళ సంస్థలు, షెల్ కంపెనీలకు నిధుల మళ్లింపు, లోన్ ఎవర్‌గ్రీనింగ్ వంటి అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. 2018లో 3వేల742కోట్ల రూపాయలు ఉన్న రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ కార్పొరేట్ రుణాలు 2019నాటికి 8వేల 670 కోట్లకు పెరగడం సెబీ దృష్టికి వచ్చింది. ఈ రుణాలకు ముందు యస్ బ్యాంక్ ప్రమోటర్ల ఖాతాలకు నిధులు బదిలీ అయినట్లు ఈడీ అనుమానిస్తోంది, ఇది క్విడ్ ప్రో క్వో ఒప్పందం కింద జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. విచారణలో తదుపరి పరిణామాలు రిలయన్స్ గ్రూప్‌పై గణనీయమైన ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పాత కారుకు మంచి ధర రావాలా?



కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధరను పొందడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది. చాలా మందికి కారు కొనుగోలు చేయాలనే కల ఉంటుంది. కొందరేమో వారి వద్ద ఉన్న పాత కారును అమ్మేసి కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. అయితే మీ పాత కారు మంచి ధరకు అమ్ముడు పోవాలంటే కొన్ని ట్రిక్స్‌ను పాటించడం మంచిదంటున్నారు టెక్ నిపుణులు. అప్పుడే మీ పాత కారుకు అద్భుతమైన రేట్ వచ్చే అవకాశం ఉంటుంది. మీరు కొత్త కారును కొనుగోలు చేయాలనే ఉత్సాహంలో ఉంటే, మీ పాత కారును విక్రయించాలనుకుంటే, మీ పాత కారుకు మంచి ధరను పొందడానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. మీరు మీ పాత కారును ఎవరికైనా విక్రయించినప్పుడు అది పాతదని, ఇంజిన్ పనిచేయడం లేదని, సమస్యలున్నాయని చెప్పడం తరచుగా వింటుంటాము. మీడియా నివేదికల ప్రకారం.. దేశంలో సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ వేగంగా పెరుగుతోంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, పెట్రో ధరలు నిరంతరం పెరగడమే ఇందుకు కారణం. మీరు కూడా మీ కారును విక్రయించాలనుకుంటే, కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. తద్వారా మీరు కారుకు మంచి ధరను పొందవచ్చు. మీ కారును కండీషన్‌గా ఉంచుకుంటే ఎవరికైనా విక్రయించవచ్చు. డీలర్‌కు విక్రయించవచ్చు లేదా డీలర్‌షిప్‌కు తిరిగి ఇవ్వవచ్చు. కారు రూపురేఖలతోనే ఫస్ట్ ఇంప్రెషన్ ఏర్పడింది. కారు రూపాన్ని చూడటం ద్వారా ఒక నమ్మకం ఏర్పడుతుంది. దాని ఆధారంగా అతను దానిని కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటాడు. అందువల్ల మీరు మీ కారు లోపలి, వెలుపలి భాగాన్ని సరిగ్గా ఉంచడం చాలా ముఖ్యం. దీనితో మీరు మీ కారును అమ్మడం ద్వారా మంచి డబ్బు పొందవచ్చు.కారును ఎప్పటికప్పుడు సర్వీస్ చేయాలి. ఇంజన్ ఆయిల్, కూలెంట్ టాప్-అప్, ఫ్యూయల్ ఫిల్టర్‌ని క్రమం తప్పకుండా మార్చాలి. ఇది కారును మంచి స్థితిలో ఉంచుతుంది. ఇది మంచి ధరను పొందే అవకాశాలను పెంచుతుంది. కొన్నిసార్లు మీరు కారుపై ఉన్న చిన్న పాటి గీతలు మీ కారు ధరను తగ్గించేలా చేస్తాయి. మీరు కారును విక్రయించడానికి వెళ్ళినప్పుడు, గీతలు ధరను మాత్రమే తగ్గిస్తాయి. చిన్న చిన్న డెంట్లను వెంటనే సరిచేయండి.

## హెచ్‌డీఎఫ్‌సీ ఖాతాదారులకు అలర్ట్
## రాత్రి నుంచి సేవలు నిలిపివేత..



ఈ అంతరాయం సమయంలో మీ అన్ని లావాదేవీలకు వాలెట్‌ని ఉపయోగించమని బ్యాంకు సిఫార్సు చేస్తోంది. తమ సేవలను మరింతగా మెరుగుపరచడానికి సర్వర్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. బ్యాంక్ ఖాతాదారులకు ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం ఏర్పడనున్నట్లు వెల్లడించింది. జూలై 24వ తేదీన రాత్రి 10 గంటల నుంచి 25వ తేదీ తెల్లవారు జాము గంటల వరకు 6 గంటల పాటు బ్యాంకుకు సంబంధించిన సేవల్లో అంతరా యం ఏర్పడనున్నట్లు బ్యాంకు సూచించింది. కస్టమర్లు కొన్ని గంటల పాటు లావాదేవీలలో సమస్యలను ఎదుర్కొంటారు. సిస్టమ్ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపింది. ఈ సందర్భంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు యాప్‌లోని సేవలను అంతరాయం ఏర్పడనుంది. అలాగే ఈ అంతరాయం సమయంలో మీ అన్ని లావాదేవీలకు ఝుఝుజూజూ వాలెట్‌ని ఉపయోగించమని బ్యాంకు సిఫార్సు చేస్తోంది. తమ సేవలను మరింతగా మెరుగుపరచడానికి సర్వర్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు బ్యాంకు తెలిపింది. ఈ విషయం బ్యాంకు తన వినియోగదారులకు మెయిల్ కూడా పంపినట్లు తెలిపింది. సేవలను మరింతగా మెరుగు పర్చేందుకు వినియోగదారులు సహకరించాలని బ్యాంకు కోరింది.

# టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు
# బాదిన టీమిండియా టాప్ క్రికెటర్లు వీరే!



ఇది టీ20ల జమానా.. కో...డితే బంతి బౌండరీ దాటాల్సిందే.. పొట్టి ఫార్మాట్లో ఫోర్లు, సిక్సర్లు సులువుగానే కొట్టేయవచ్చు. కానీ టెస్టుల్లో సిక్స్ బాదడం అరుదుగా కనిపిస్తూ ఉంటుంది. సంప్రదాయ ఫార్మాట్లో ఆచితూచి ఆడకపోతే భారీ మూల్యమే చెల్లించాల్సి వస్తుంది. మంచి నైపుణ్యం ఉన్న ఆటగాళ్లు కూడా మాత్రమే సరిగ్గా షాట్‌ను కనెక్ట్ చేసి టెస్టుల్లో సిక్స్‌లు బాదగలరు. అప్పట్లో ఆడం గిల్‌క్రిస్ట్, వీరేందర్ సెహ్వాగ్, బ్రెండన్ మెకల్లమ్, క్రిస్ గేల్ అలవోకగా సిక్సర్లు కొడితే.. తర్వాత రోహిత్ శర్మ మహేంద్ర సింగ్ ధోని కూడా తమదైన షాట్లతో అలరించారు.

కాలానికి అనుగుణంగా పిచ్‌లు ఫ్లాట్‌గా మారుతున్న వేళ ప్రస్తుతం డిఫెన్స్ షాట్లకు బదులు దూకుడుగా బౌలర్లపై విరుచుకుపడే బ్యాటర్ల సంఖ్య పెరుగుతోంది. టెస్టు క్రికెట్‌లో ప్రస్తుతం టీమిండియా యువ తరంగాలు రిషభ్ పంత్, యశస్వి జైస్వాల్ విధ్వంసకర షాట్లతో వీరూ, రోహిత్, ధోనిల సిక్సర్ల వారసత్వాన్ని కొనసాగిస్తుండగా.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా వీరికి పోటీనిస్తున్నాడు.

### సెహ్వాగ్ రికార్డు సమం చేసిన పంత్

అయితే, ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు సందర్భంగా సిక్సర్ల రికార్డులో పంత్ సెహ్వాగ్‌ను సమం చేశాడు. టెస్టుల్లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. కాగా టెండుల్కర్-ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా భారత్- ఇంగ్లండ్ ప్రస్తుతం ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడుతున్న విషయం తెలిసిందే. తొలి టెస్టులో ఇంగ్లండ్.. రెండో టెస్టులో భారత్ గెలిచాయి. ఇక కీలకమైన మూడో టెస్టులో ఆఖరి వరకు పోరాడినా టీమిండియాకు ఓటమే ఎదురైంది. దీంతో ప్రస్తుతం ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ క్రమంలో మాంచెస్టర్ వేదికగా బుధవారం మొదలైన నాలుగో టెస్టులో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులు చేసింది.

### గాయం వేధిస్తున్నా

అయితే, తొలి రోజు ఆటలో గాయపడిన పంత్ 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగి.. రెండో రోజైన గురువారం తిరిగి వచ్చి మరో 17 పరుగులు సాధించాడు. టీమిండియా మెరుగైన స్కోరు చేయడంలో పంత్ అర్ధ శతకం కూడా కీలకం. మొత్తంగా 75 బంతులు ఎదుర్కొన్న పంత్.. 54 పరుగులు సాధించాడు. ఇందులో మూడు ఫోర్లు, రెండు సిక్స్‌లు ఉన్నాయి. జోఫ్రా ఆర్చర్‌లో బాదిన సిక్సర్‌తో పంత్ సెహ్వాగ్ రికార్డును సమం చేయడం విశేషం. అయితే మ్యాచ్‌ల పరంగా చూస్తే సెహ్వాగ్ కంటే పంత్ ముందే ఈ మైలురాయిని చేరుకున్నాడు.

## అన్‌స్టాపబుల్ రూట్..
## వెటరన్ ఆల్‌రౌండర్ రికార్డు కనుమరుగు..!



ప్రపంచంలోనే అత్యుత్తమ టెస్టు బ్యాటర్లలో ఒకడైన జో రూట్ రికార్డుల పర్వాన్ని లిఖిస్తున్నాడు. ఇంగ్లండ్ తరఫున అత్యధిక శతకాల వీరుడిగా చరిత్ర సృష్టించిన ఈ స్టార్ ప్లేయర్ మరో మైలురాయిని అధిగమించాడు. స్వదేశంలో భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో పరుగుల వరద పారిస్తున్న రూట్.. జాక్వెస్ కలిస్‌ను దాటేశాడు. మాంచెస్టర్ టెస్టులో మూడో రోజు 32 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అతడీ ఘనత సాధించాడు. దక్షిణాఫ్రికా వెటరన్ 13,289 రన్స్‌తో మూడో స్థానంలో ఉండగా.. రూట్ అతడిని అధిగమించాడు. ప్రస్తుతం ఇంగ్లండ్ మాజీ సారథి టాప్ -3లో కొనసాగుతున్నాడు. అతడి కంటే ముందు సచిన్ టెండూల్కర్(15,921), రికీ పాంటింగ్(13,378)లు ఉన్నారంతే. రూట్ ఇదే తీరుగా చెలరేగితే పాంటింగ్‌ను దాటేసి టాప్ 2గా నిలవడం ఖాయం. తొలిసారి నిర్వహిస్తున్న అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో రూట్ శతకాలతో రెచ్చిపోయాడు. లార్డ్స్ మైదానంలో భారత్‌పై సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్న రూట్ కెరియర్లో 37వ సారి మూడంకెల స్కోర్ అందుకున్నాడు. తనకు అచ్చొచ్చిన వేదికపై మరెవరికీ సాధ్యం కాని రికార్డును పట్టేశాడు రూట్. ఇక టీమిండియాపై అత్యధిక పర్యాయాలు వంద కొట్టిన రెండో ఆటగాడిగా చరిత్ర సృష్టించాడీ ఇంగ్లండ్ మాజీ సారథి. లార్డ్స్‌లో కీలక ఇన్నింగ్స్‌తో శతకం బాది జట్టును పటిష్ట స్థితిలో నిలిపిన రూట్ ఒకే మైదానంలో అత్యధిక సెంచరీల వీరుల క్లబ్‌లో చేరాడు. అతడికి ఈ మైదానంలో ఇది ఎనిమిదో సెంచరీ కాగా.. శ్రీలంక వెటరన్ మహేల జయవర్ధనే కొలంబో మైదానంలో ఏకంగా 11 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

# స్పోర్ట్స్

## టీమిండియా మాజీ కోచ్‌నే నమ్ముకున్న వారియర్స్..
## టైటిల్ కల నెరవేరుస్తాడా..?



భారత పురుషుల జట్టు మాజీ సహాయక కోచ్ అభిషేక్ నాయర్ మళ్లీ బిజీ అయ్యాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ మూడో టైటిల్ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయర్.. ఈసారి అమ్మాయిలకు శిక్షణ ఇవ్వనున్నాడు. మహిళల ప్రీమియర్ లీగ్ ఫ్రాంచైజీ యూపీ వారియర్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గా నాయర్ నియమితులయ్యాడు. ఆ జట్టుకు మూడు సీజన్లు కోచింగ్ ఇచ్చిన జాన్ లెవిస్ స్థానంలో నాయర్‌ను తీసుకున్నట్టు శుక్రవారం యూపీ యాజమాన్యం ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఐపీఎల్‌లో కోల్‌కతాకు ఆపై భారత జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా సేవలందించిన నాయర్ తమ జట్టు టైటిల్ కలను సాకారం చేస్తాడని యూపీ యాజమాన్యం నమ్ముతోంది. 'యూపీ వారియర్స్‌తో రెండేళ్ల క్రితం పని చేశాను. బెంగళూరు ఆ జట్టు ప్లేయర్లకు మెలకువలు చెప్పాను. కానీ, ఈసారి హెడ్‌కోచ్‌గా పెద్ద బాధ్యత అప్పగించారు. మహిళల క్రికెట్ అభివృద్ధికి డబ్ల్యూపీఎల్ చక్కని వేదిక. నాలుగో సీజన్‌లో యూపీ స్క్వాడ్ ప్రతిభావంతులతో నిండేలా చూస్తాను. ఇప్పటికే ఆ జట్టు పటిష్టంగానే ఉంది' అని నాయర్ వెల్లడించాడు. నిరుడు గౌతం గంభీర్ బృందంలో ఒకడిగా టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌గా ఎంపికైన నాయర్‌పై అనుకోకుండా వేటు పడింది. దాంతో.. అతడిని కోల్‌కతా రా రామ్మంటూ ఆహ్వానించింది. అయితే.. 18వ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా తీవ్రంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే.

### తొమ్మిదింట మాత్రమే..

మహిళల ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ నుంచి బరిలోకి దిగుతున్న ఐదు జట్లలో యూపీ వారియర్స్ ఒకటి. ఆరంభ ఎడిషన్‌లో కోచ్ జాన్ లెవిస్ మార్గనిర్దేశనంలో యూపీ ప్లే ఆఫ్స్ వరకూ వెళ్లింది. అయితే.. నాకౌట్ పోరు ముంబై ఇండియన్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. నిరుడు జరిగిన టోర్నీలో యూపీ మూడు విక్టరీలతో నాలుగో స్థానంలో నిలిచింది. మొత్తంగా డబ్ల్యూపీఎల్‌లో ఆ జట్టు 25 మ్యాచుల్లో తొమ్మిదింట మాత్రమే గెలుపొందింది. ఈసారి మాత్రం ఛాంపియన్‌గా నిలిచేందుకు యూపీ పక్కాగా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే టాలెంట్ స్కౌట్‌గా, వ్యూహకర్తగా అనుభవమున్న అభిషేక్‌ను ప్రధాన కోచ్‌గా నియమించింది యూపీ మేనేజ్‌మెంట్.



## పరువాల అందాలతో ఆకట్టుకుంటున్న సోనాల్ చౌహాన్



## ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’ ట్రైలర్ రిలీజ్

మత్తు వదలరా ఫేం.. టాలీవుడ్ యువ నటుడు నరేష్ అగస్త్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’ ఈ సినిమాకు విపిన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆగష్టు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా లవ్ కమ్ మ్యూజికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. తన అమ్మమ్మ కన్న కలలను మనవడు నేరవేర్చడానికి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ. ఉమా దేవి కోటా నిర్మించిన ఈ చిత్రానికి మోహనా కృష్ణ అద్భుతమైన విజువల్స్ అందించగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. రబియా ఖాటూన్ కథానాయికగా నటిస్తుండగా.. రాధికా శరత్ కుమార్, విరాజిత, తులసి, సుమన్, తనికెళ్ల భరణి, ఆమని వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## బిడ్డ కోసం అప్పుడే మొదలుపెట్టేశారు

మెగాహీరో వరుణ్ తేజ్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. ఈ ఏడాది మే నెలలో తన భార్య లావణ్య త్రిపాఠి ప్రెగ్నెన్సీతో ఉన్న విషయాన్ని బయటపెట్టాడు. అప్పటినుంచి ఓవైపు సినిమా చేస్తూనే మరోవైపు భార్యతో ఎప్పటికప్పుడు టూర్స్ వేస్తూనే ఉన్నాడు. ఇకపోతే పుట్టబోయే బిడ్డ కోసం ఇప్పటినుంచే షాపింగ్ కూడా మొదలుపెట్టేశారు. ఈ విషయాన్ని స్వయంగా లావణ్య త్రిపాఠినే బయటపెట్టింది. నాగబాబు కొడుకు వరుణ్ తేజ్. ‘ముకుంద’ సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ఫిదా, కంచె లాంటి చిత్రాలతో ఆకట్టుకున్నాడు. ఎఫ్ 2, ఎఫ్ 3 మూవీస్‌తో హిట్స్ కొట్టాడు. కానీ తర్వాత నుంచి సినిమాలైతే చేస్తున్నాడు గానీ సక్సెస్ కాలేకపోతున్నాడు. గతేడాది ‘మట్కా’తో వచ్చాడు కానీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం ఓ హారర్ కామెడీ చిత్రం చేస్తున్నాడు. అసలు విషయానికొస్తే తనతో కలిసి సినిమాలు చేసిన హీరోయిన్ లావణ్య త్రిపాఠిని ఆరేడేళ్ల పాటు ప్రేమించిన వరుణ్ తేజ్.. 2023 నవంబరులో పెళ్లి చేసుకున్నాడు. ఈ మే నెలలో తాము తల్లిదండ్రులు కాబోతున్న విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు రాబోయే బేబీ కోసం షాపింగ్ చేయడం లాంటివి చూస్తుంటే మరో నెలరోజుల్లో గుడ్ న్యూస్ చెబుతారేమో అనిపిస్తుంది.




## విజయ్ దేవరకొండ, సందీప్ వంగా, గౌతమ్.. ‘కింగ్‌డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్’ వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ మరో వారం రోజుల్లో(జూలై 31) కింగ్‌డమ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది.. సత్యదేవ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. జూలై 31న ఈ సినిమా రాబోతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా చిత్రబృందం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ‘కింగ్‌డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్’ పేరుతో ఒక ప్రత్యేక ఇంటర్వ్యూను విడుదల చేసింది. ఈ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, విజయ్ దేవరకొండ ఉన్నారు. ఈ పాడ్ కాస్ట్‌లో కింగ్‌డమ్ సినిమా విషయాలతో పాటు సందీప్ అప్‌కమింగ్ ప్రాజెక్ట్ స్పిరిట్, విజయ్ అప్‌కమింగ్ చిత్రాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తుంది.



## ‘కింగ్‌డమ్’ డబ్బింగ్ పూర్తి చేసిన భాగ్యశ్రీ భోర్సే

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న పాన్ ఇండియా చిత్రం ‘కింగ్‌డమ్స జూలై 31న రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇందులో విజయ్ దేవరకొండ స్పై ఏజెంట్‌గా కనిపించబోతున్నాడు. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి నటి భాగ్యశ్రీ భోర్సే డబ్బింగ్ పూర్తి చేసుకుంది. ఆమె డబ్బింగ్ స్టూడియోలో ఉన్న ఒక చిత్రాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.